


19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 18 జనవరి 2026 పేజీలు 10


## కూకట్‌పల్లి పరిసరాల్లో

# దోమల దండయాత్ర

**దోమల కారణంగా అందమైన, ఆహ్లాదకరమైన కమ్యూనిటీల్లో కూడా సాయంత్రం వేళ బయట తిరగలేని పరిస్థితి**

- చెరువులపై నిర్లక్ష్యం, అధికారుల అలసత్వమే కారణమా?
- ఇళ్లలోనే దోమల బ్యాట్లతో "షటిల్ ఆడుతున్న పరిస్థితి"



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి పరిసర ప్రాంతాల్లో దోమల సమస్య తీవ్ర స్థాయికి చేరింది. విపరీతంగా పెరిగిన దోమల కారణంగా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా దోమకాటుతో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న వారు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం వేళ సాధారణ జీవనం పూర్తిగా అస్తవ్యస్తమైందని వాపోతున్నారు. కూకట్ పల్లి చుట్టుపక్కల ఉన్న కాముని చెరువు, మైసమ్మ చెరువు, రంగదాముని చెరు వులు పూర్తిగా మురికి కూపాలుగా మారాయి. చెరువులన్నీ గుర్రపుడెక్కతో నిండిపోయి క్రికెట్ మైదానంలా పచ్చగా మారడంతో అవి దోమలకు అనువైన పెంపక కేంద్రాలుగా మారాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే దోమల విపరీత పెరుగుదలకు ప్రధాన కారణమని పేర్కొంటు న్నారు. గతంలో కనీస స్థాయిలో అయినా సమస్య నియంత్రణకు చర్యలు తీసుకునేవారని స్థానికులు గుర్తు చేస్తున్నారు. గుర్రపుడెక్కను తొలగించడం, చెరువుల్లో గంబూసియా చేపలను వదలడం, చెరువుల పరిసరాల్లో మందుల పిచికారీ చేయడం వంటి చర్యలు అప్పట్లో క్రమం తప్పకుండా జరిగేవని తెలిపారు. అప్పటి స్థానిక శాసనసభ్యుల మాధవరం కృష్ణారావు సహకారంతో బోట్లు ఏర్పాటు చేసి మరీ చెరువులను శుభ్రం చేసేవారని చెప్పారు. అయితే గత రెండు సంవత్సరాలుగా అలాంటి ప్రయత్నాలే లేకపోవడం గమనార్హమని, అధికారులు ఈ సమస్యను గుర్తించనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు, ఈ చెరువుల చుట్టుపక్కల ఒకప్పుడు

మిగతా 2లో

## శాంతియుత ర్యాలీని అడ్డుకొని అరెస్టు చేయడం అన్యాయం!

### ఎమ్మెల్యే ముఠా గోపాల్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సికింద్రాబాద్ సాంస్కృతిక అస్తిత్వాన్ని కాపాడటం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో శాంతియూత ర్యాలీ నిర్వహిస్తుంటే అడ్డుకొని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను అరెస్టు చేయడం. అ ప్రజాస్వామికం అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సికింద్రాబాద్ బచావో పేరిట శాంతియుత నిర్వహించిన ర్యాలీకి బయలుదేరిన టిఆర్ఎస్ యువ నాయకుడు జయసింహ తో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను అరెస్టు చేశారు..అనంతరం వారిని అంబర్పేట్ పోలీస్ స్టేషన్ తరలించారు..సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వంగా పాలను కొనసాగిస్తుందని మల్లిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పాలకులు ఇందిరమ్మ పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న ఈ పాలనలో శాంతియుతంగా ర్యాలీని అవకాశం కూడా లేదా అని ప్రశ్నించారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ,డివిజన్ ప్రెసిడెంట్లు ఎం రాకేష్ కుమార్, వై శ్రీనివాస్, శంకర ముదిరాజ్, వల్లాల శ్యామ్ యాదవ్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, కొండ శ్రీధర్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, దిన దయాల్ రెడ్డి, కార్యదర్శులు, సాయి కృష్ణ, దామోదర్ రెడ్డి, పోతుల శ్రీకాంత ,ాాతీబఅ ఖబఘ్మితీ,శివ ముదిరాజ్, సుధాకర్ గుప్తా, వాల్లాల శ్రీనివాస్ యాదవ్, కేశవ పురం అరుణ్, ముదిగొండ మురళి, ఇంద్రసేనారెడ్డి, వల్లల్ రవి, రవి యాదవ్, బిక్షపతి, బొట్టు శీను, తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు

# పోరాడుతాం

- లష్కర్ జిల్లా అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్
- 220 సంవత్సరాల సికింద్రాబాద్ ప్రాంత అస్థిత్వాన్ని దెబ్బ తీసే విధంగా ప్రభుత్వం కుట్రలు
- జిహెచ్ఎంసి ఏర్పాటుకు ముందే సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఉండే
- హైదరాబాద్ ఒక్కటే జిల్లాలో 14 నియోజకవర్గలా





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేసే వరకు తమ పోరాటాన్ని ఆపేది లేదని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నల్ల జెండాలు చేతబూని, మెడలో నల్ల కండువాలు వేసుకొని మోండా మార్కెట్ నుండి బాటా, జనరల్ బజార్ మీదుగా వీ+ రోడ్ లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు చేరుకొని అక్కడ కొద్దిసేపు బైఠాయించారు. అక్కడ కు చేరుకున్న పోలీసులు మీ ర్యాలీకి అనుమతి లేదంటూ అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తో పాటు మిగిలిన వారిని అరెస్ట్ చేసి రాంగోపాల్ పేట పోలీసు స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ పోలీసు స్టేషన్ లో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని రెండు సంవత్సరాల నుండి పోరాడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఒకటి, 4 నియోజకవర్గాలకు కూడా జిల్లాలు ఉన్నాయని, ఈ విషయాన్ని ఇటీవల అసెంబ్లీ లో ముఖ్యమంత్రి ప్రస్తావించారని గుర్తు చేశారు. అలాంటిది 14 నియోజకవ ర్గాలకు హైదరాబాద్ ఒక్కటే జిల్లా ఉన్నందున సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో లష్కర్ జిల్లా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఈ ప్రాంతం నుండి వీూ గా ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఈ ప్రాంతానికే చెందిన ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ లకు విజ్ఞాపనలను అందజేసినట్లు వివరించారు. కాగా ఇటీవల +ఎవీజ ని డీ లిమిటేషన్ లో భాగంగా ప్రభుత్వం ా== వరకు విస్తరించి 300 డివిజన్ కు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే 300 డివిజన్ లను మూడు కార్పోరేషన్ లుగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. మూడు కార్పోరేషన్ లలో 220 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరు, ఈ ప్రాంత అస్థిత్వాన్ని దెబ్బ తీసే విధంగా ప్రభుత్వం కుట్రలు చేస్తుందని చెప్పారు. +ఎవీజ ఏర్పాటుకు ముందు సికింద్రాబాద్ ప్రత్యేక మున్సిపాలిటీ గా ఉన్నదని ఆయన గుర్తు చేశారు. సికింద్రాబాద్ పేరుతోనే మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ కు ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని వివరించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు అందరికీ

మిగతా 2లో

# ప్రజల గొంతు వినాలి

● ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పందించాలి ● డంపింగ్ యార్డ్‌ను తొలగించాలి ● ప్రజాభిప్రాయం మేరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి ● హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్




కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :నందనవనం ప్రజల అభిప్రాయానికి విరుద్ధంగా స్థానిక శాసనసభ్యులు సుధీర్ రెడ్డి ముందుండి నందనవనంలో డంపింగ్ యార్డును ఏర్పాటు చేయడం వలన స్థానికంగా నివాసముంటున్న ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని హస్తినాపురం డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొందరపాటు నిర్ణయం వలన ఆ ప్రాంత ప్రజలు నిరంతరం అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వారి జీవన ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సమాజంలో వారి సాంఘిక హోదా కూడా తగ్గిపోయే పరిస్థితి ఏర్పడింది.ప్రజలకు ఇంతటి అన్యాయం జరిగే విధంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఎమ్మెల్యే నాయకత్వం వహించడం అత్యంత బాధాకరమన్నారు. అదే నందనవనంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ వార్డు కార్యాలయంలో, ఆ ప్రాంత ప్రజలకు అన్ని విధాలా ఉపయోగపడే సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఏర్పాటు చేయాలనే న్యాయమైన ప్రజా డిమాండ్‌పై ఎమ్మెల్యే ఇప్పటివరకు కనీసం ఒక మాట కూడా మాట్లాడకపోవడం ఆయన అనైతిక రాజకీయ మనస్తత్వానికి నిదర్శనం అని బిజెపి పార్టీ భావిస్తోందన్నారు. నందనవనం ప్రజలు ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చెందాలనే నిజమైన ఆకాంక్ష ఎమ్మెల్యే కి, స్థానిక కార్పొరేటర్ కి మరియు కాంగ్రెస్ నాయకులకు ఉంటే, తక్షణమే వార్డు కార్యాలయంలో సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీసును ఏర్పాటు చేసి తమ చిత్తశుద్ధిని ప్రజల ముందు నిరూపించుకోవాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తోంది. లేనియెడల, నందనవనం ప్రజలపై బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల కుటిల రాజకీయాలు ఎలా ప్రభావం చూపుతున్నాయో ప్రజల దృష్టికి తీసుకెళ్లి, ప్రజాక్షేత్రంలో ఈ రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పేందుకు బిజెపి పార్టీ శక్తివంచన లేకుండా పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ఉద్యోగుల సమస్యల సాధనకోసం నావంతు సహకారం అందిస్తా

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఉద్యోగుల సమస్యల సాధనలో టిఎన్జీవో సంఘం గత ఏనిమిది దశాబ్దాలుగా ఏనలేని కృషి చేయడం ఎంతో అభినందనీయమని,ఉద్యోగుల సమస్యల సాధనకు తనవంతు సహకారం అందిస్తానని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం సచివాలయంలోని రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఛాంబర్‌లో టి.ఎన్.జి.వో.కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీల ఆధ్వర్యంలో టిన్జీవోల కేంద్ర సంఘం 2026 డైరీ ,క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్,ఎస్.ముజీబ్‌హుస్సేనీలు మాట్లాడుతూ గత రెండేళ్ళకుపైగా సమస్యలు పరిష్కారం కావడంలేదని,కేవలం 3 పెండింగ్ డి.ఏ.లు విడతల వారిగా ఇచ్చినప్పటికి,తిరిగి 5 పెండింగ్ డి.ఏ.లు పెండింగ్‌లో పడినాయని,ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారు తగిన చొరవ తీసుకుని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకటేశ్వర్లు,కోశాధికారి ముత్యాల సత్యనారాయణతోపాటు టి.ఎన్.జి.ఓ.నేతలు,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నేతలు పాల్గొన్నారు.

# నేడు దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి



వనస్థలిపురం ఎన్టీఆర్ చౌరస్తాలో కార్యక్రమానికి అభిమానులు తరలి రావాలి

హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలుగు జాతి ఆత్మ గౌరవ ప్రతీక పద్మ శ్రీ దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం ఆదివారం వనస్థలిపురం ఎన్టీఆర్ చౌరస్తాలో నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు తెలిపారు. నందమూరి విగ్రహానికి నివాళ్లు అర్పించే ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కి గౌడ్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.వి. కృష్ణ ప్రసాద్‌లు హాజరవుతున్నారని, ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో అభిమానులు పాల్గొనాలని రామారావు తెలిపారు.

## టిఆర్ఎస్ (డి) ఎన్నికల గుర్తు టెలిఫోన్

రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ (డి) పార్టీ రాబోయే స్థానిక సంస్థల్లో పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు .మున్సిపల్ , కార్పొరేషన్, ఎంపీటీసీ , జడ్పిటిసి ఎన్నికలలో, గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో టిఆర్ఎస్ ( డి) పోటీ చేస్తుందని తెలియజేశారు టిఆర్ఎస్ ( డి) యువ నాయకత్వాన్ని, అనుభవ నాయకత్వాన్ని, మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు పోతుందని తెలిపారు. కావున తెలంగాణ సబ్బండ వర్గ ప్రజలు మన టెలిఫోన్ గుర్తును గుర్తుపెట్టుకోవాలని అన్నారు. పార్టీ తరపున పోటీ చేసే వారికి ఏ , బి ఫాం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## మహిళ మెడలో గొలుసు చోరీ



హయత్ నగర్, మేజర్ న్యూస్ః నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలో గొు చోరీ జరిగిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ పరిధిలోని బ్లైండ్స్ కాలనీకి చెందిన మారగోని మాణెమ్మ శనివారం ఉదయం రాజ్యలక్ష్మి కాలనీలో ఉండే పెద్ద కొడుకు ప్రమోద్ ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా, ఇద్దరు గుర్తు తెలియని యువకు బైక్ పై వెనక నుంచి వచ్చారు. సదరు మహిళ మెడలో ఉన్న రెండున్నర తులాల బంగారు గొు లాక్కొని పారిపోయారు. తేరుకున్న రాజ్యలక్ష్మి అరుస్తుండగా దుండగూగోల్ మెయిన్‌రోడ్డు వైపు వెళ్లారు. మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసు తెలిపారు.

## కూకట్‌పల్లి పరిసరాల్లో

# దోమల దండయాత్ర

**మొదటి పేజీ తరువాయి :** దట్టమైన అటవీ ప్రాంతం ఉండేదని, అది దోమల వ్యాప్తికి సహజ అడ్డుగోడగా పనిచేసేదని స్థానికులు చెబుతున్నారు. కానీ ఇప్పుడు ఆ వృక్ష సంపదను తొలగించి బహుళ అంతస్తుల నివాస సముదాయాలకు అనుమతులు ఇవ్వడంతో దోమలు నేరుగా నివాస ప్రాంతాల్లోకి చొచ్చుకొస్తున్నాయని తెలిపారు. నిర్మాణ సంస్థలే నిర్మించి విక్రయించిన ఇళ్లలోనే నివాసం ఉండలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చెరువులను ఆనుకుని ఆకాశాన్ని తాకేలా 25 నుంచి 30 అంతస్తుల వరకు బహుళ అంతస్తుల నివాస సముదాయాలు వేల సంఖ్యలో నిర్మాణంలో ఉన్నాయి. రియల్ ఎస్టేట్ సంస్థలు రంగురంగుల బ్రోచర్లతో 'జూబ్లీహిల్స్‌కు అనుసంధానం', 'అత్యాధునిక సౌకర్యాలు' అంటూ భారీగా ప్రచారం చేస్తూ విక్రయాలు చేస్తున్నాయి. అన్ని సౌకర్యాలు ఉన్నా, దోమలు మాత్రం వీటన్నింటినీ పూర్తిగా డామినేట్ చేస్తున్నాయని నివాసితులు ఆరోపిస్తున్నారు. 30వ అంతస్తులో కూడా తలుపులు, కిటికీలు మూసుకున్నా దోమల మూకుమ్మడి దండయాత్ర కొనసాగుతుండటం పరిస్థితి తీవ్రతను చాటుతోంది. దోమల కారణంగా అందమైన, ఆహ్లాదకరమైన కమ్యూనిటీల్లో కూడా సాయంత్రం వేళ బయట తిరగలేని పరిస్థితి నెలకొంది. కమ్యూనిటీల్లో ఉన్న పార్కులు, పిల్లల ఆటస్థలాలు ఖాళీగానే ఉంటున్నాయి. గేటెడ్ కమ్యూనిటీల్లో ప్రతిరోజూ దోమల మందు, పొగ పిచికారీ చేస్తున్నప్పటికీ ఫలితం శూన్యమేనని వాపోతున్నారు. ఇళ్లలోనే దోమల బ్యాట్లతో "షటిల్ ఆడుతున్న పరిస్థితి" నెలకొందని వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు. మరి గేటెడ్ కమ్యూనిటీల పరిస్థితి ఇలా ఉంటే, చెరువుల చుట్టుపక్కల ఉన్న రాఘవేంద్ర కాలనీ, కైతలాపూర్, సఫ్దార్ నగర్, బాలాజీ నగర్, అల్లాపూర్, సేవాలాల్ నగర్ వంటి కాలనీల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని స్థానికులు తెలిపారు. ఐడియల్ ప్రాంతంలో కొనసాగుతున్న భారీ నిర్మాణాల కారణంగా రానున్న మూడు నాలుగు సంవత్సరాల్లో ఈ ప్రాంతం మరో హౌసింగ్ బోర్డు కాలనీలా మారనుందని, వేల సంఖ్యలో కుటుంబాలు ప్రభుత్వ అనుమతులతో నిర్మించిన నివాస సముదాయాల్లో కోట్లు వెచ్చించి ఇళ్లు కొనుగోలు చేస్తున్నాయని చెప్పారు. అయితే ఈ దారుణమైన దోమల దండయాత్ర గురించి వారికి ఇప్పటికీ పూర్తిగా అవగాహన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్ మాజీ అధ్యక్షులు బండి మధుసూదన రెడ్డి తో పాటు సైబర్ సిటీ కమ్యూనిటీల సొసైటీ నివాసితులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని వినయపూర్వకంగా కోరారు. చెరువుల అభివృద్ధి, గుర్రపుడెక్కను పూర్తిస్థాయిలో తొలగించడం, మురికి నీరు నిల్వ లేకుండా శాశ్వత చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఈ దోమల దండయాత్రకు అడ్డుకట్ట వేయగలమని వారు స్పష్టం చేశారు.

## సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు

# పోరాడుతా

**మొదటి పేజీ తరువాయి :**

తమ ఉద్యమానికి మద్దతు తెలపాలని ఇటీవల లేఖలు కూడా పంపినట్లు వివరించారు. ఈ ఉద్యమం రోజు రోజుకు మరింత ఉధృతం అవుతుందని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ ను తాము ఏమి చేయలేదని చెప్పారని, ముఖ్యమంత్రి చెప్పింది పూర్తిగా అసత్యం అని అన్నారు. సికింద్రాబాద్ పరిధిలోని పోలీసు సర్కిల్స్, +నవీజ లోని కొన్ని డివిజన్ లను మల్కాజిగిరి పరిధిలోని జోన్ లలో చేర్చారని, ఇప్పటికే కార్యకలాపాలు కూడా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంత చరిత్ర, అస్తిత్వం రక్షించబడాలంటే సికింద్రాబాద్ కార్పోరేషన్ ఏర్పాటు తోనే సాధ్యం అన్నారు. దీనికోసం ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శాంతి ర్యాలీకి పిలుపునిచ్చారని చెప్పారు. ర్యాలీకి పోలీసు శాఖ అనుమతి కోసం ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ లో దరఖాస్తు చేస్తే మా పరిధిలో కాదంటూ మల్కాజిగిరి కమిషనరేట్ కు తమ దరఖాస్తు పంపారని, అక్కడ మా పరిధి కాదంటూ సికింద్రాబాద్ ఐజూ కి ఇలా అధికారులే కన్ఫ్యూజన్ కి గురైనారని వివరించారు. శుక్రవారం రోజు కూడా తాము ర్యాలీ నిర్వహించే ప్రాంతాలను పోలీసు అధికారులు పరిశీలించారని చెప్పారు. కాగా శుక్రవారం రాత్రి తమ ర్యాలీకి అనుమతి నిరాకరిస్తూ వాట్సాఫ్ ద్వారా సమాచారం ఇచ్చారని తెలిపారు. అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించి అనుమతులు తెచ్చుకొని భారీ ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. అక్రమ అరెస్ట్ లతో పోరాటం ఆగదని చెప్పారు. ఈ రోజు చేపట్టిన ర్యాలీకి హాజరై మద్దతు తెలిపిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, నాగులు, కె.కిషోర్ కుమార్, కొండాపురం మహేష్ యాదవ్, ఆరీఫ్, నాగలక్ష్మి, అమర్, జగదీష్, సత్యనారాయణ, మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్, లోకనాథం తదితరులు ఉన్నారు.

## అతిపెద్ద జ్యూస్ లైన్ మానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వాలెన్సియా న్యూట్రిషన్ లిమిటెడ్ అనుబంధ సంస్థైన వాలెన్సియా బేవరేజెస్ అండ్ సూపర్ వాటర్ ఆధ్వర్యంలో తెలంగాణలోనే అతిపెద్ద జ్యూస్ లైన్ మానుఫ్యాక్చరింగ్ యూనిట్ హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ బేవరేజ్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీలోని యూనిట్–2ను చర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా ఫేస్–2లో ప్రారంభించినట్లు వాలెన్సియా న్యూట్రిషన్ లిమిటెడ్ ప్రమోటర్, మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ తురాఖియా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వి.బి.ఎస్.డబ్ల్యూ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జైషా, వి.బి.ఎస్.డబ్ల్యూ డైరెక్టర్ జాన్ పీ మైఖేల్ పర్యవేక్షణలో వాలెన్సియా బేవరేజెస్ అండ్ సూపర్ వాటర్(వి.బి.ఎస్.డబ్ల్యూ) యూనిట్–1, యూనిట్–2 లను కంపెనీకి చెందిన ఇన్ హౌజ్ ఇంజనీరింగ్ టీం ఏర్పాటు చేసిందని తెలిపారు. 2013లో ఏర్పాటైన ఎఫ్.ఎం.సి.జి సంస్థ ఫంక్షనల్ బేవరేజెస్, సప్లిమెంట్లు, ఆరోగ్యంపై దృష్టి సారించిన వినియోగ ఉత్పత్తులు సహా తొమ్మిది విభాగాల్లో వాలెన్సియా న్యూట్రిషన్ లిమిటెడ్ కార్యకలాపాలు కొనసాగిస్తోందని తెలిపారు.



లండన్ లో నివాసమం టూ తెలుగు సాం ప్రదాయాలకు ఆన వాలైనా మకర సంక్రాంతి వేడుకలను జరుపు కుంటున్న తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరంలోని వనస్థలిపురానికి చెందిన జ్యోతి రామకృష్ణ, చిన్నారి అక్షయ, మామ సాయికిరణ్‌లు

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శన







కొండాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం వరంగల్ నుండి విచ్చేసిన ప్రముఖ కూచిపూడి నాట్య గురువు తి తాడూరి రేణుక శిష్య బృందం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆద్యంతం అలరించింది.ప్రత్యేకంగా ప్రదర్శిం చిన శ్రీకృష్ణ సత్య కూచిపూడి నృత్య రూపకం అత్యంత ఆహ్లాదకరంగా సాగి, ప్రేక్షకుల మన్ననలు పొంది ంది. నాట్యంలోని భావాభినయం, లయాత్మకత, నృత్య నైపుణ్యం విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో వెన్నెల హాస్య, సుదీప్తి, విలాసిని, లాస్య, సాయికృతిక, స్వాతి, కృతిక రాజ్, సంధ్య రాణి, ఆకాంక్ష, స్వజిత, సమన్వి, వాసవి, నైవేద్య తదితర కళాకారులు తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను మెప్పించారు.

## తెలుగు సాంప్రదాయం పండుగ సంక్రాంతి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : తెలుగు సాంప్రదాయ పండగ సంక్రాంతి అని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా లో ని మచ్చర్ల గ్రామంలోని ఆలూరు మండలం, స్థానిక రైతు గంగారెడ్డి మల్లవ్వ వ్యవసాయ భూమిలో పసుపు తోట నోము, చెరుకు తోట నోము సాంప్రదాయ పండుగను ఘనంగా జరుపుకున్నామని తెలిపారు.సంక్రాంతి గ్రామాల్లో సాంప్రదాయ బద్ధంగా చేస్తారని, దాని వల్ల గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు సుభిక్షంగా ఉంటారని వివరించారు. పసుపు తోట నోము, చెరుకు తోట నోము గ్రామాల్లో ప్రత్యేకంగా ఆయా తోటల్లోనే చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు కృష్ణ, జయ, సుకుమక్క, రాణీ, లత, మౌనిక, హంస, వనజ, శ్యామల, లింగవ్వ, రాజవ్వ, మనోజ్, శేషు, సౌమ్య, గంగారెడ్డి, ఆశ్రిత, మనోజ్ఞ, గుండ్రి సౌమ్య, నాగేష్ తదితరులు పండుగలో పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE:: MEDCHAL-MALKAJGIRI DIST; AT : KUSHAIGUDA
**O.S.No. 990 of 2025**
BETWEEN:
Sri Dachapalli Anjaiah and another
**.....Plaintiffs**
**AND**
The Mandal Tahsildhar - Malkajgiri and another
**....Defendants**
To
All Concerned
The General public hereby informed that Sri Dachapalli Anjaiah and other have filed suit for Declaration of Legal Heirs to declare the Plaintiffs are the legal heirs of Late DACHAPALLI KRISHNA VENI who was died on 15th October, 2025. The case is posted for any claims are objections on 11-02-2026 from any concern. Hence if any person is/are having any claims/objections they may appear before the Hon'ble Principal Senior Civil Judge::Mechal Malkajgiri District at Kushaiguda on **11-02-2025 at10:30am** failing which the matter will be decided on the material available.
**(By order of the Court)**
Sd/-
**YATA BHASKAR**
**SURENDER RAO PENCHALA**
**Advocates**
H.No.LIG - 97, TSIIC Colony,
Post: ECIL, Hyderabad -500062
Cell No. 9849613691 / 7997444488

## ఉద్యమాల పేరుతో సికింద్రాబాద్ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్న మాజీ మంత్రులు

### జై సికింద్రాబాద్. ఉద్యమ కమిటీ అధ్యక్షుడు కృష్ణకుమార్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: టిఆర్ఎస్ నాయకులైన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావుకు జై సికింద్రాబాద్ ఉద్యమ కమిటీ అధ్యక్షుడు. హై కోర్ట్ న్యాయవాది కృష్ణకుమార్ గౌడ్ ఓ చాలెంజ్ విసురుతున్నాను.అని అన్నారు మీరు మంత్రులుగా పని చేస్తున్న సమయంలోనే నేను మీ దగ్గరకు వచ్చి, సికింద్రాబాద్ జిల్లాను, సికింద్రాబాద్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఆ సమయంలో మీ ముఖ్యమంత్రికి కూడా నేను వినతిపత్రం ఇచ్చాను.అప్పట్లో స్వయంగా పద్మారావు గారే నాతో మాట్లాడుతూ,“సికింద్రాబాద్ జిల్లాను, కార్పొరేషన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయను” అని స్పష్టంగా చెప్పారు.ఇప్పుడు మీ ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోగానే, రాజకీయ పబ్బం గడుపుకోవడానికి మాత్రమే, మీరు సికింద్రాబాద్‌ను విడగొడుతున్నారని, సికింద్రాబాద్ పేరు మారుస్తున్నారని రాజకీయాలు చేస్తున్నారు.మీరు ఒక విషయం గమనించాలి. మొన్ననే ముఖ్యమంత్రి స్పష్టంగా, అందరికీ అర్థమయ్యే విధంగా,“సికింద్రాబాద్ ప్రాంతాన్ని విడదీయను, పేరు కూడా మార్చను” అని చెప్పారు.అయినా మీరు ఎందుకు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు? ఎందుకు ప్రజలను మీ వెనుక తిప్పుకోవాలని ప్రయత్నిస్తున్నారు? సికింద్రాబాద్ ప్రజలు అమాయకులు కాబట్టి, వారిని ఈ కొత్త రూపంలో వల వేసి, మీ వెనుక తిప్పుకొని ఒక ఉద్యమం నడిపించాలని మీరు అనుకుంటున్నారు. కానీ ఇది పూర్తిగా తప్పు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీలు సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులను, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులను, అలాగే హైదరాబాద్ జిల్లా అధ్యక్షులను కూడా ప్రకటించాయి.కానీ మీ టిఆర్ఎస్ పార్టీకి మాత్రం స్పష్టమైన స్టాండ్ లేదు. మీ టిఆర్ఎస్ పార్టీ ఈ విధంగా డివిజన్ చేయలేదు. ఇప్పటికీ ఒకే హైదరాబాద్ కమిటీ మాత్రమే ఉంది.మీరు కూడా ముందుగా జిల్లాలుగా విభజించి, కమిటీలు ఏర్పాటు చేసుకోండి. ఒకవేళ రేపు ముఖ్యమంత్రి నిజంగా సికింద్రాబాద్‌కు నష్టం చేస్తే, అప్పుడు ఉద్యమం చేయండి.కానీ ఊరికే ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని, ప్రజలను మభ్యపెట్ట వద్దని, జై సికింద్రాబాద్ జిల్లా ఉద్యమ కమిటీ అధ్య క్షుడు నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్ హైకోర్టు న్యాయవాది విలేకరుల సమావేశంలో తెలిపారు

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన




హయత్ నగర్, మేజర్ న్యూస్ః అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ సీఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు శనివారం మితాభ ఆధరణ విద్యాలయ (అనాథాశ్రమం) విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి వ్యాసరచన పోటీ నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమత అందజేశారు. అనంతరం రోడ్డు భద్రతపై విద్యార్థులకు ప సూచన చేశారు.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, R. R. DISTRICT, AT: HAYATH NAGAR**
O.S. No. 1088 OF 2025
Karnakanti Janaiah and others
...Plaintiffs
AND
Thasildhar, Hayathnagar Mandal and another ...Defendants
To,
ALL CONCERNED
It is hereby take notice that the plaintiff's herein have filed the above suit in the above mentioned court for declaration of legal heirs and successors of deceased K.Lingamma who was died on 03-01-2008 in respect of schedule propery. The said matter is posted to 19-01-2026 for appearance of any objectionable persons. Therefore it hereby informed that if anybody having interest or claim on the legal heirs of said deceased person may appear in the above-mentioned court by 10: 30 A.M., either in person or through an advocate on the above-mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.
**SCHEDULE PROPERTY**
All that the land bearing plot no.35, in Survey Nos.124 and 125, admeasuring 230 Sq.yards or 192.28 Sq. Mtrs, Under Ward No.4, Block No.11 of Poultry, situated at Anmagal Hayathnagar Village, Hayathnagar Mandal, Ranga Reddy District and bounded follows.NORTH :: Neighbours Land SOUTH :: Plot no. 34, EAST :: 30' Wide Road, WEST :: Plot no.28.
( BY ORDER OF THE COURT)
**BANDI NARESH**
ADVOCATE
Office At: 4-2-86, Old Road,
Hayathnagar, R.R District, 9985771982

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE - CUM -CHIEF JUDICIAL MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DIST., AT: MALKAJGIRI**
O.S. NO. 989 OF 2025
BETWEEN:-
Sri Popuri Subba Rao and others
..Plaintiffs
And
1. The Tahsildar, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District.
2. Polagoni Sainath ,
3. All concerned. ..Defendants
NOTICE
TO
All Concerned (D.3)
Please take notice that the above named Plaintiffs filed Suit for Declaration, Declaring the plaintiffs are the legal heirs and Successors of Popuri Jhansi Lakshmi Bai @ P. Jhansi Lakshmi W/o Popuri Subba Rao, who died on 27-12-2024, regarding property i.e. Schedule of Property - All that the Open Plot No. 30, in Survey No. 128 to 132, admeasuring 720 sq. yards equivalent to 604.8 Square meters, Situated at Gandhi Nagar Colony-IV, Yemnampet Village, Yamnampet Gram Panchayat, Ghatkesar Mandal, R.R. Dist., presently Medchal- Malkajgiri Dist., and bounded by:- NORTH :: 30 Feet wide Road, SOUTH :: Plot No. 29, EAST :: Plot Nos. 98, WEST :: 50'Wide Road
The above case is posted on 11-02-2026 at 10:30 A.M., for your appearance. If you fail to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.
BY ORDER OF THE HON'BLE COURT
Sd/- **M/S. L.KRISHNA, R. NISHANTH,**
Advocates,
Flat No. 302, S.S. Apartments,
Near Shivaji Chowk, Sainagar
Colony, Chaitanyapuri, Kothapet,
Hyderabad- 68, T.S.
Cell : 9346724744,

# ఘనంగా సంగమేశ్వర్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు, ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ జర్నలిస్ట్ సంగమేశ్వర్ తన జన్మదిన వేడుకను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన పుట్టినరోజు సంద ర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సహచర జర్నలిస్ట్ లు జన్మదిన శు భా కాంక్షలు తెలిపారు. వివిధ కాలనీలు, రాజకీ య పార్టీలకు చెందిన నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలయ్ బల య్ టీం సభ్యులు అజయ్, విజయ్, భాస్కర రెడ్డి ,శర్మ నాగరాజు, శ్రీశైలం, రఘునాథ్, నరే ష్, రమేష్, అదే విధంగా మౌలాలికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలస్వామి, బీసీ సెల్ డివిజన్ జాయింట్ సెక్రటరీ రాందాసు నాగరాజు ముదిరాజ్,సునీల్ , అనిల్,వికాస్ నరేష్, ఆయనను కలిసి పూలబొకే, శాలువా లతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారం దరి ఆనందోత్సాహాల నడుమ సంగమేశ్వర్ కేక్ కట్ చేసి వారికి తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మీ అందరి ఆనందో త్సాహాల నడుమ జన్మదిన వేడుకలు జరు పుకోవటం తనకు ఓ మరుపురాని మధురా నుభూతి నింపిందన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా తనను కలిసి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాం క్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలి పారు. అలాగే సోషల్ మీడియా ద్వారా తన కు గ్రీటింగ్స్ తెలిపిన మీడియా మిత్రులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్య కర్తలకు, పలు కాలనీల ప్రజలకు సంగమేశ్వర్ ధన్యవాదాలు తెలియజేశారు.



# భూగోళ శాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ముహమ్మద్ ముజాఫ్ఫర్ ఉస్మానియా యూనివర్శిటీ, హైదరాబాదు ద్వారా నగర భూసంస్కరణ పై తన పరిశోధనకు భూగోళ శాస్త్రంలో పీహెచ్.డి డిగ్రీని పొందాడు. ఆయన పరిశోధనా గ్రంథం శీర్షిక హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాలలో భూసంస్కరణ -- రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండల్ కేస్ స్టడీ జియోఇన్ఫర్మాటిక్స్ , కంప్యూటేషనల్ డిజైన్ విధానం కాగా, ఇందులో హైదరాబాద్ వేగవంతమైన పట్టణ అభివృద్ధి పరిసర ప్రాంతాలపై ఎలా ప్రభావం చూపుతోందో ఆయన విశ్లేషించారు. ఆధునిక జియోఇన్ఫర్మాటిక్స్ కంప్యూటేషనల్ సాంకేతికతలను వినియోగిస్తూ, ముజాఫ్ఫర్ కేశంపేట్ మండలంలో భూవినియోగ మార్పులు, పర్యావరణ ప్రభావాలు, సామాజిక--ఆర్థిక పరిణామాలను శాస్త్రీయంగా విశ్లేషించారు. ఆయన పరిశోధన, స్థిరమైన నగర ప్రణాళిక మరియు బాధ్యతాయుత అభివృద్ధికి విలువైన అవగాహనను అందిస్తుంది. ఈ అధ్యయనం డా. మొహమ్మద్ అఖ్తర్ అలీ మార్గదర్శకత్వంలో పూర్తయ్యింది. ఉస్మానియా యూనివర్శిటీ ఆయన నిబద్ధతను అభినందించి, భూగోళ శాస్త్రం మరియు పట్టణ అధ్యయనాలలో ఆయన చేసిన ముఖ్యమైన కృషిని గుర్తించి, ఈ అకాడమిక్ విజయంపై ఆయనకు శుభాకాంక్షలు తెలిపింది.

# ప్రత్యేక నిధులతో అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు పూర్తి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రత్యేక నిధులు కేటాయించి డివిజన్ లోని అన్ని కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. సంక్రాంతి సంబురాలలో భాగంగా గురువారం ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ కార్పొరే టర్ ప్రేమ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్య క్షుడు నోరి సత్యమూర్తి మాట్లాడుతూ, స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో తమ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నాలా పైకప్పు, కమ్యూనిటీ హాల్ తదితర అభివృద్ధి పనులు పూర్తి చేశారని, ఈ సందర్భంగా కాలనీ అభి వృద్ధికి సహకరించిన కార్పొరేటర్ కు కృత జ్ఞతలు తెలియజేశారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక నిధులు కేటాయించి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, బాక్ డ్రైనేజీ పనులు పూర్తి చేశాన ని తెలిపారు. వరద ముంపు కాలనీలలో చాలా వరకు సమస్యలకు పరిష్కారం లభిం చిందన్నారు. ఓపెన్ జిమ్, బండ చెరువు వద్ద అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, త్వరలో ఇవి ప్రజలకు అందుబాటులోకి తీసు కుని వస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో పెద్ద ఎత్తున అర్హులైన వారి దరికి చేరాయని తెలిపారు. ముఖ్యంగా గృహజ్యోతి పథకంలో భాగంగా కరెంటు బిల్లుల భారం తగ్గిందని, ఈ పథకం ప్రారం భించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా డిప్యూటీ సీఎం, మంత్రి భట్టి విక్ర మార్క లబ్ధిదారులకు పంపిన సందేశాన్ని ఇంటింటికి వెళ్లి అందించామన్నారు. మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు సహకారంతో, చేపట్టిన పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ఆయన వివరిం చారు. మల్కాజిగిరి జోన్ గా ఏర్పడిన సంద ర్భంగా అభివృద్ధి పనులకి మరింత నిధులు సాధించడానికి ప్రయత్నిస్తానని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్య క్షుడు నోరి.సత్యమూర్తి, కార్య నిర్వాహక కార్యదర్శి సచిన్, సభ్యులు విజయ్, రత్నభూ షణ్, జగదీశ్వర్ రావు, సురేష్, శ్రీనివాసులు మోహన్, రాములు, సత్యనారాయణ, ఏస య్య తదితరులు పాల్గొన్నారు

# పండిన హాస్యం..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ హ్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో అశోక్ నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ లో నిర్వహించారు. ఎల్ ఎస్ ఆర్ మూర్తి మోహన కృష్ణ శరత్చంద్ర ఎంవీసుబ్రమణ్యం ఈ వేడుకను నిర్వహించారు.గత 5 సంవత్సరాలుగా క్లబ్ ద్వారా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.సినీ దర్శకుడు జంధ్యాల జయంతి సందర్భంగా ఈ వేడుకను నిర్వహించారు.ముఖ్య అతిధిగా దూరదర్శన్ మాజీ డైరెక్టర్ పాలకుర్తి మధు సూదన రావు యువకళా వాహిని లంకా లక్ష్మీనారాయణ అతిధులుగా హాజరయ్యారు. ఎంవీ సుబ్రమణ్యం ( ఫ్రెండ్స్ కామెడీ క్లబ్) మోహన కృష్ణ శారదా జ్యోతి నందూరి సుందరి నాగమణి అన్న పూర్ణ ఏ ఎస్ ఆర్ మూర్తి కుటుంబరావు ఆర్ వీ రమణ కామెడీ స్కిట్స్ ప్రదర్శించారు.ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులు అశోక్ నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.లక్ష్మీ వైష్ణవి ప్రజ్ఞ సంప్రదాయ నాట్యం చేశారు.ఎల్ ఎస్ ఆర్ కే మూర్తి కుటుంబరావు ఆధ్వర్యంలో ఈ వేడుకను నిర్వహించారు.

# తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలి : కూకట్ పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీను బాబు

- రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కూకట్ పల్లిలో అరైవ్ అలైవ్ కార్యక్రమం
- ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్లపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ణ కార్యక్రమంలో భాగంగా, కూకట్ పల్లి పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న బ్లాక్ స్పాట్లను అధికారులు సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీను బాబు, కెపిహెచ్బి ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ పాల్గొని, ప్రమాదాలకు దారి తీస్తున్న రోడ్డు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు, పాదచారులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదచారులు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలని, అలాగే వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటిస్తూ వాహనాలు నడపాలని అధికారులు సూచించారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు సెంట్రల్ మీడియన్ దాటి అజాగ్రత్తగా రోడ్డు దాటడం వంటి చర్యల వల్ల తీవ్ర ప్రమాదాలు సంభవిస్తున్నాయని అధికారులు హెచ్చరించారు. ఇటువంటి నిర్లక్ష్యమే అనేక రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని వారు స్పష్టం చేశారు. ప్రజలంతా రహదారి భద్రతా నియమాలను పాటించి, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితులు కూడా పాల్గొని, తమ అనుభవాలను పంచుకున్నారు. అలాగే రోడ్డు ప్రయాణికులు తమ అభిప్రాయాలు, సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## 19 నుంచి అధునాతన ఆలయాల ప్రారంభోత్సవ వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నూతనంగా నిర్మించిన అధునాతన ఆలయాల సమూహా ప్రారంభోత్సవ వేడుకలను బేగంబజార్ లోనీ కేఎం దాస్ మఠం ప్రాంగణంలో ఈ నెల 19 నుంచి 23 వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు శ్రీగణేష్ ఫౌండేషన్ ప్రతినిధులు వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఫౌండేషన్ ప్రతినిధులు శిశిర్ కేడియా, ఆశీష్ నిమాని కృష్ణకుమార్ కేడియా, ఆకాష్ కేడియా, మనీష్ శర్మ తదితరుల ప్రతినిధుల బృందం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి ఆహ్వానపత్రం అందజేసింది. కేఎం దాస్ మఠం ప్రాంగణంలో నూతనంగా పండిత్ శ్రీగణేష్ నారాయణ్ జీ, బావ్ లియా బాబా, మహాసార్ మాత, అగ్రసేన్ జీ మహారాజ్, సిద్ధ శ్రీ హరి పురుష్ మహారాజ్ , కేయం దాస్ జీ మహారాజ్, బాలక్ దాస్ జీ మహారాజ్ ల ఆలయాలను నిర్మించినట్లు వివరించారు. ఆలయాల ప్రారంభోత్సవ సందర్భంగా ఐదు రోజుల పాటు పలు ఆధ్యాత్మిక ,సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాలకు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన స్వామీజీలు మఠాధిపతులు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారని తెలిపారు.

సూర్య
www.suryaa.com



# బాలాజీ నగర్ డివిజన్‌లో జిహెచ్‌ఎంసి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

## రమ్య గ్రౌండ్ ఆక్రమణల తొలగింపుపై డీసీ గంగాధర్‌కు నివాసితుల వినతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో జిహెచ్ఎంసి చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా, డిప్యూటీ కమిషనర్ బి. గంగాధర్ బాలాజీ నగర్ డివిజన్‌లోని 3వ ఫేస్ రమ్య గ్రౌండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ నివాసితులు అక్కడికి చేరుకొని డిప్యూటీ కమిషనర్‌ను సన్మానించి, రమ్య గ్రౌండ్ చుట్టూ అక్రమంగా ఆక్రమించిన డబ్బాలు, షెడ్డులను తొలగించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. స్థానికుల మాటల్లో, రమ్య గ్రౌండ్ ముందు భాగంలో మరియు గ్రౌండ్ చుట్టూ కొంతమంది వ్యక్తులు అక్రమంగా షెడ్డులు ఏర్పాటు చేసి డబ్బాలు పెట్టి వ్యాపారాలు నిర్వహిస్తూ, అక్కడ నివసించే ప్రజలు, పాదచారులు, వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు. మరికొందరు అక్రమ షెడ్డులు, డబ్బాలను అద్దెలకు ఇచ్చి లాభాలు పొందుతున్నారని, "సొమ్ము ఒకడిది సోకు ఒకడిది" అన్నట్లుగా పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, ఈ అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా తగిన చర్యలు తీసుకుని, రమ్య గ్రౌండ్‌ను ప్రజలకు అనుకూలంగా అభివృద్ధి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ బి. గంగాధర్ సానుకూలంగా స్పందిస్తూ, అక్రమ ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకుని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కట్టా నరసింగరావు, కొల్లా శంకర్, షేక్ సత్తార్, షేక్ మహబూబ్, రాచకొండ భాస్కర్, అరవింద్ రెడ్డి, సూర్యనారాయణ, జనగాం సురేష్ రెడ్డి, గోలి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి నుంచి శబరి యాత్రకు తరలిన స్వాములు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అయ్యప్ప ధీక్షలు బూని మండల పూజలు నిర్వహించిన స్వాములు శనివారం మల్కాజిగిరి గీతా భవన్ టెంపుల్ నుండి ఇరుముడితో శబరి మలై బయలుదేరి వెళ్ళారు. శబరి యాత్రకు తరలిన వారిలో స్వాములు మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ స్వామి, జనార్దన్ గురుస్వామి, ప్రభు గురుస్వామి తదితరులు ఉన్నారు. వీరికి స్థానికులు శోభన్ బాబు ముదిరాజ్ ఘనంగా వీడ్కోలు పలికారు.

# 18న సికింద్రాబాద్‌లో లోహ్రీ సగనా ది వేడుకలు

## పంజాబీ సేవా సమితి అధ్యక్షులు దీపక్ కుమార్ జైరథ్ వెల్లడి

హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ :పంజాబ్ రాష్ట్రంతోపాటు ఉత్తర భారతదేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన పండుగలలో ఒకటైన లోహ్రీ పండుగను హైదరాబాద్ నగరంలో ఈ నెల 18న లోహ్రీ సగనా ది వేడుకలను సికింద్రాబాద్ లోని తివోలి గార్డెన్ లో లోహ్రీ మేలా పేరుతో నిర్వహిస్తున్నామని పంజాబీ సేవా సమితి అధ్యక్షులు దీపక్ కుమార్ జైరథ్ వెల్లడించారు. బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పంజాబీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ పస్సి, పూర్వ అధ్యక్షులు ప్రదీప్ లూంబా, ఉపాధ్యక్షులు జగ్మోహన్ స్చదేవ, అనూప్ ఫాక్కే,
కార్యదర్శి రాజ్ కుమార్ గణోత్ర, సంయుక్త కార్యదర్శి అమిత్ ఖర్బందా, కోశాధికారి యోగేష్ సర్వాల్, సభ్యులు రమేష్ తనేజా, నితిన్ టాండన్, జైపాల్ ఖురానా లాతోకలసి దీపక్ కుమార్ జైరథ్ లోహ్రీ మేలా పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. శీతాకాలం చివరిలో రబీ పంటల కోతను సూచించే సమయంలో , మంచి అదృష్టాన్ని స్వాగతించడానికి పంజాబీ కుటుంబాలు లోహ్రీ పండుగను జరుపుకుంటామని అన్నారు. రోజంతా జరిగే ఈ వేడుకల్లో పంజాబీ ప్రజలు రంగురంగుల సాంప్రదాయ దుస్తులు ధరించి, ఆవు పేడతో లోహ్రీ దేవత




తాయారు చేసి పూజించి, కట్టెలు కాల్చి మంటలను వెలిగించి, మంట చుట్టూ పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ, నువ్వులు, బెల్లం , రేవడీలను వేస్తూ శ్రేయస్సు కోసం ప్రార్థిస్తూ, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుకుంటారని చెప్పారు. రాజ్ కుమార్ గణోత్ర మాట్లాడుతూ జంట నగరాల్లో నివసిస్తున్న పంజాబీలను ఏకతాటిపైకి తీసుకురావడానికి, పంజాబీ సంప్రదాయాల యొక్క గొప్ప వారసత్వాన్ని పరిరక్షించడానికి ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

# సూర్యనగర్‌లో రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ లో 17 లక్షల రూపాయల వ్యయ్యంతో నూత నంగా చేపట్టబోతున్న రోడ్డు పనులకు శనివా రం స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ప్రారంభించారు. అనంత రం ఆమె మాట్లా డుతూ వినాయక్ నగర్ డివిజన్ సమగ్రా భివృద్ధే తన ధ్యేయమని స్పష్టం చేశారు. అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు తన శాయశక్తులా కృషి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్య క్షుడు శ్యామ్, సుందర్ యాదవ్, సుబ్రమ ణ్యం, ప్రకాష్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వరయ్య, సత్యనారాయణ, అశోక్, రాము,మాధవి, గీత, జ్యోతి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో పండగ పూట పేదలు పస్తులు

▶▶ రేషన్ అందక షాపుల చుట్టూ చక్కర్లు కొడుతున్న ప్రజలు

▶▶ హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యం చారి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ప్రజా పాలనలో పండగ పూట పేద ప్రజలు పస్తులతో పడుకునే పరిస్థితి రావడం దౌర్భాగ్యం అని హస్తినాపురం డివిజన్ బీ ఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యం చారి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో సాంప్రదాయాలకు ఆనవాలైన పండుగలను పేద ప్రజలు గర్వంగా జరుపుకునే విధంగా రేషన్ షాపుల ద్వారా ముందస్తు సరుకులను పంపిణీ చేసేవారని గుర్తు చేశారు. అందుకు విరుద్ధంగా నేడు ముందస్తు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన చౌక ధరల దుకాణాలు గత వారం రోజుల నుండి తెరుచుకోక పోవడం తో ప్రజలు రేషన్ షాప్ చుట్టూ ప్రదక్షిణలు చేసి నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు,
ప్రతి నెల రెండు వారాలపాటు ఇవ్వవలసిన రేషన్ తూ తూ మంత్రంగా నాలుగు రోజులు ఇచ్చి స్టాక్ అయిపోయిందని చెబుతున్నారు.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన అని చెప్పి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని,ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోగా ఉన్న పథకాలకు తూట్లు పొడుస్తున్నారని అని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి రేషన్ షాపుల సమస్యలు మొదలుకొని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడం లో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు., అధికార యంత్రాంగం సామాన్యుల పట్ల నిర్లక్ష్య ధోరణి తో పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని సత్యం చారి ఆరోపించారు. ప్రజా సంక్షేమం పట్టని ప్రభుత్వాలకు ప్రజలే సరైన రీతిలో బుద్ధి చెప్తారని హితవు పలికారు.

# బాలికను ప్రాణాలు కాపాడిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు

MEDICOVER
HOSPITALS
HI-TEC CITY

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మెదడు, ఊపిరి తిత్తులు, మూత్రపిం డాలు రోగనిరోధక వ్యవస్థను ఒకేసారి ప్రభావితం చేసిన అత్యంత ప్రాణాపాయ వ్యాధితో బాధపడిన 17 ఏళ్ల బాలికను మెడికవర్ వైద్యుల సమిష్టి కృషితో విజయవంతంగా చికిత్స చేసి ప్రాణాపాయం నుంచి బయటకు తీసుకొచ్చారు. ఆగస్టు నెలలో బాలికకు అకస్మాత్తుగా మూర్ఛలు రావడంతో పరిస్థితి తీవ్రంగా మారింది. చికిత్సకు స్పందించకపోవడంతో ఆమెను వెంటిలేటర్‌పై ఉంచి డీప్ సెడేషన్ ఇవ్వాల్సి వచ్చింది. రక్తపరీక్షల్లో ఆటోఇమ్యూన్ వ్యాధి లక్షణాలు బయటపడటంతో స్టెరాయిడ్లు ఇమ్యూన్ మాడ్యులేటింగ్ మందులతో చికిత్స ప్రారంభించారు. తదుపరి రోజుల్లో ఆమెకు తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, శ్వాసకోశ వైఫల్యం, రక్తపోటు ప్రమాదకరంగా పడిపోవడం, మూత్రపిండాలు పనిచేయకపోవడం వంటి సమస్యలు ఏర్పడి డయాలిసిస్ అవసరమైంది.

డ్రగ్–రెసిస్టెంట్ బ్యాక్టీరియా ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా గుర్తించారు :

ఈ అత్యంత సంక్లిష్ట కేసును డా. ఘనశ్యామ్ బృందం, డా. ఏ. రఘుకాంత్, డా. చైతన్య, డా. రంజిత్, డా. కమల్ కిరణ్ బృందం మరియు డా. శివ్ అనూప్‌లతో కూడిన పల్మోనాలజి, న్యూరాలజీ, క్రిటికల్ కేర్ మరియు నెఫ్రాలజీ వైద్యుల బృందం సమన్వయంతో చికిత్సను అందించారు. అడ్వాన్స్డ్ ఐసీయూ చికిత్స, లక్ష్యిత యాంటీబయోటిక్స్ మరియు నిరంతర పర్యవేక్షణతో బాలిక క్రమంగా కోలుకొని ప్రస్తుతం పూర్తిగా స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు.

# మాగంటి సునీతకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన చిన్న రమేష్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌ను సంక్రాంతి పండుగ సందర్భంగా ఏజీ కాలనీ డివిజన్‌కు చెందిన పలువురు పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు గురువారం కలిసారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జీటీఎస్ దేవాలయ మాజీ చైర్మన్ చిన్న రమేష్ ఆధ్వర్యంలో వారు మాగంటి సునీతను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్న రమేష్ పుష్ప గుచ్ఛం అందజేసి ఆమెను శాలువాతో సత్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులు గులాబీ రంగు గాలిప టాలను ప్రదర్శించారు. కార్య క్రమంలో అజ్జుభాయ్, మహబూబ్ భాయ్, సమద్ భాయ్, అఫ్జల్ భాయ్, ఓమర్ ఖాన్, జాకీర్, గోపాల్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.



# అమెజాన్ మ్యూజిక్ గ్లోబల్ ‘2026 ఆర్టిస్ట్స్ టు వాచ్ ప్రచారం ఆవిష్కరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా కొత్త సంగీత ప్రతిభను పరిచయం చేసే లక్ష్యంతో అమెజాన్ మ్యూజిక్ తన ప్రతిష్టాత్మక గ్లోబల్ ప్రచారం “అమెజాన్ మ్యూజిక్: 2026 ఆర్టిస్ట్స్ టు వాచు ను అధికారికంగా ఆవిష్కరించింది. ఈ ప్రచారం ద్వారా 2026లో సంగీత ప్రపంచంలో సంచలనం సృష్టించబోయే 49 మంది ఔత్సాహిక కళాకారులను ఎంపిక చేసింది. వివిధ దేశాలు, భాషలు, సంగీత శైలుల నుంచి వచ్చిన ఈ కళాకారులు భవిష్యత్ సంగీత దిశను నిర్దేశించనున్నారని అమెజాన్ మ్యూజిక్ పేర్కొంది. ఈ ఏడాది ఎంపికైన కళాకారులు అమెజాన్ మ్యూజిక్‌కు చెందిన 28 ప్రముఖ గ్లోబల్ ప్లేలిస్ట్స్‌లో ప్రదర్శించబడనున్నారు. ‘కంట్రీ హీట్జ’, ‘ప్లాటినో’, ‘ఆర్ ఎ బి రొటేషన్ణ’, ‘కే-పాప్ నౌ’ వంటి ప్రసిద్ధ ప్లేలిస్ట్స్ ద్వారా డెస్టిన్ కాన్రాడ్, సెయి వైబ్స్, ఏజెయ్, మాక్స్ స్టైలర్, ప్రెసిడెంట్, న్యూడాడ్, మియావ్, ఆడం క్లోబి వంటి కళాకారులు శ్రోతలకు చేరువ కానున్నారు. దీనివల్ల కొత్త సంగీతానికి ప్రపంచవ్యాప్తంగా విస్తృత వేదిక లభించనుంది. ఈ ప్రచారంలో భాగంగా అమెజాన్ మ్యూజిక్ ప్రత్యేకంగా రూపొందించిన “2026 ఆర్టిస్ట్స్ టు వాచు ప్లేలిస్టును కూడా ప్రారంభించింది. ఇందులో 49 మంది కళాకారుల పూర్తి గ్లోబల్ జాబితాను ఒకే చోట వినే అవకాశం శ్రోతలకు లభిస్తుంది. ఏడాది పొడవునా కొత్త పాటలతో ఈ ప్లేలిస్టును నిరంతరం అప్‌డేట్ చేస్తామని అమెజాన్ మ్యూజిక్ వెల్లడించింది. దీంతో ఫ్యాన్స్ తమకు ఇష్టమైన కొత్త కళాకారుల సంగీత ప్రయాణాన్ని దగ్గర నుంచి అనుసరించవచ్చు. ఈ సందర్భంగా అమెజాన్ మ్యూజిక్ ఎనిమిది కొత్త అమెజాన్ మ్యూజిక్ ఒరిజినల్స్ ను కూడా విడుదల చేసింది. జేడాన్, వెంగాయో కలిసి ఆలియా యొక్క “వన్ ఇన్ ఎ మిలియను పాటను కవర్ చేయగా, జాక్ జాన్ కింగ్, క్లో కిషా, జమీ మెక్‌డొనాల్డ్, బెబో డ్యూమాంట్, అషెన్ వంటి కళాకారులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పాటలకు తమ స్వంత శైలిలో తాజా రూపం ఇచ్చారు. ఫ్రిక్టావో అందించిన ఇన్‌స్ట్రుమెంటల్ ట్రాక్ ఈ సిరీస్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రచారం గురించి అమెజాన్ మ్యూజిక్ గ్లోబల్ హెడ్ ఆఫ్ మ్యూజిక్ పాల్ ఫిర్త్ మాట్లాడుతూ, “ఆర్టిస్ట్స్ టు వాచ్ ప్రతి సంవత్సరం మాకు ఎంతో అర్థవంతమైన కార్యక్రమం. ఇది కొత్త కళాకారులకు మద్దతు ఇవ్వడమే కాకుండా, వారి కెరీర్‌లో కీలక దశలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువస్తుంది. 2026 కోసం ఎంపికైన 49 మంది ప్రతిభావంతుల సంగీతాన్ని మా అతిపెద్ద ప్లేలిస్ట్స్ మరియు ప్రత్యేక ఒరిజినల్స్ ద్వారా ఫ్యాన్స్ ఆస్వాదించగలుగుతారు” అని తెలిపారు. ఈ ప్రచారం ద్వారా అమెజాన్ మ్యూజిక్ సంగీత ఆవిష్కరణలో మరో కీలక అడుగు వేసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కైట్ ఫెస్టివల్‌లో రవి శేఖర్ రెడ్డి జోష్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగకు ప్రతి ఒక్కరు పతంగులను ఎగురవేసి కుల మతాలకు అతీతంగా ప్రాంతీయతత్వం లేకుండా సమైక్యతను చాటుదామని ఏఐసీసీ జాతీయ కో-ఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. యవతీ యువకులకు పతంగులు పంపిణీ చేసిన డాక్టర్ రవిశేఖర్ ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్ కాలనీలో స్వయంగా పతంగులను ఎగురవేసి డీజే సాంగ్స్‌తో యువతి యువకుల్లో ఉత్సాహాన్ని నింపారు. చైనా మాంజా అతి ప్రమాదకరమని, నార్మల్ దారాలతో మనం పతంగులను ఎగురవేద్దామని కైట్ ఫెస్టివల్ జరుపుకోవడం ముఖ్యమే అని మన సంతోషం ఇంకొకరికి విషాదం కాకూడదని, బాధ కలుగొద్దని ఈ సందర్భంగా కైట్ ఫెస్టివల్ వేడుకలలో డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు.

# ఐఎండిబి 2026లో ప్రకటించిన భారతీయ సినిమాలు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా సినిమాలు, టీవీ షోలు మరియు సెలెబ్రిటీల సమాచారం కోసం విశ్వసనీయమైన వేదికగా పేరుగాంచిన ఐఎండిబి 2026 సంవత్సరానికి గాను ఎంతగానో ఎదురుచూడబడుతున్న భారతీయ సినిమాల జాబితాను విడుదల చేసింది. ఐఎండిబికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న 250 మిలియన్లకు పైగా నెలవారీ వినియోగదారుల వాస్తవిక పేజ్ వ్యూస్ ఆధారంగా ఈ జాబితాను సిద్ధం చేసినట్లు సంస్థ వెల్లడించింది. అభిమానులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్న సినిమాలే ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి.ఈ జాబితాలో మొదటి స్థానంలో ‘కింగ్ణ నిలిచింది. షారుఖ్ ఖాన్ మరియు దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ కలయికలో రూపొందుతున్న ఈ సినిమా కోసం ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూడు సంవత్సరాల విరామం తర్వాత ఎస్‌ఆర్‌కే వెండితెరపై తిరిగి కనిపించనున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రెండో స్థానంలో ‘రామాయణ పార్ట్ 1’, మూడో స్థానంలో ‘జన నాయగన్ణ నిలిచాయి. మొత్తం 20 సినిమాలున్న ఈ జాబితాలో ఐదు భాషల సినిమాలు చోటు దక్కించుకోవడం విశేషం. ఇందులో 10 హిందీ సినిమాలు ఉండగా, తెలుగు నుంచి 5, తమిళం నుంచి 3, మలయాళం నుంచి 1, కన్నడ నుంచి 1 సినిమా ఉన్నాయి. ఈ జాబితాలో స్పిరిట్, టాక్సిక్, బ్యాటిల్ ఆఫ్ గల్వాన్, ఆల్ఫా, బార్డర్ 2, ఫౌజి, ది ప్యారడైజ్ వంటి భారీ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ సినిమాల్లో నటిస్తున్న స్టార్ నటీనటుల జాబితా కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. యష్, నయనతార, ప్రభాస్, రణబీర్ కపూర్, ఆలియా భట్, సన్నీ డియోల్, తృప్తి డిమ్రీ వంటి ప్రముఖులు పలు సినిమాల్లో కనిపించనున్నారు. అలాగే ఈ జాబితాలో ధురంధర్ 2 మరియు బార్డర్ 2 వంటి సీక్వెల్స్ ఉండటం మరో విశేషం. అంతేకాదు, ఆల్ఫా (వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్), బెంజ్ (లోకేష్ సినిమాటిక్ యూనివర్స్), శక్తి శాలిని (మాడ్డాక్ హారర్-కామెడీ యూనివర్స్) వంటి సినిమాటిక్ యూనివర్సుల సినిమాలు కూడా ఉన్నాయి. 2026లో విడుదలకానున్న ఈ సినిమాలపై అభిమానులు ఇప్పటికే ఐఎండిబి వాచ్‌లిస్ట్‌లలో చేర్చుకుంటూ ఆసక్తి చూపుతున్నారు. విడుదల తేదీలు, ట్రెయిలర్లు, ప్రత్యేక కంటెంట్ వంటి వివరాల కోసం అభిమానులు ఐఎండిబి ‘మోస్ట్ ఆంటిసిపేటెడ్ణ విభాగాన్ని సందర్శించవచ్చని సంస్థ సూచించింది. 2026లో భారతీయ సినిమా పరిశ్రమకు ఇది ఒక ప్రత్యేకమైన, ఉత్సాహభరితమైన సంవత్సరం కానుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సంక్రాంతి సంబురాల్లో క్రికెట్ పోటీలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్ నగర్ ఇ బ్లాక్‌లో సూపర్ సిక్సిస్ స్పోర్ట్స్ అరినా మైదానంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వి.టీమ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా చిన్నారులకు క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసారు. విద్యార్థులు రెండు టీమ్‌లగా ఏర్పాటయ్యి పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న వారందరికీ క్రికెట్ కిట్‌లను అందజేసారు. ఈ సందర్భంగా మస్తాన్‌రెడ్డి మాట్లాడుతూ క్రిడలను ప్రోత్సహించడం, క్రీడాకారులను ప్రోత్సహించడం తమకెంతో ఆనందమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కాంగ్రెస్ నాయకులు రవీందర్ ముదిరాజ్, రాజారెడ్డి, సుధాకర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన పోలీస్ స్టేషన్ వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో సిబ్బంది స్వచ్ఛందంగా శనివారం పచ్చదనం -- పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లలో ఉన్న వాహనాలు, కోర్టు కేసులకు సంబంధించిన పాత వాహనాలు, అబాండెడ్ వాహనాలను సమగ్రంగా గుర్తించి వేరు చేసి, ప్రత్యేకంగా కేటాయించిన ప్రదేశాల్లో క్రమబద్ధంగా నిలిపారు. అలాగే రికార్డుల నిర్వహణ మరింత సక్రమంగా ఉండేలా తగిన చర్యలు తీసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లతో పాటు పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు.



అదేవిధంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

# కనుల పండువగా “ తరణం” గజల్స్

## రవీంద్ర భారతిలో సుఫీ సంగీతోత్సవాలు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : హైదరాబాద్ ఆర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో “తరణం” పేరిట గజల్స్, సుఫీ సంగీత ఉత్సవాలు ఆద్యంతం శ్రోతలను వినులవిందు చేసింది. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖ గాయకులు తమ దైన శైలిలో అద్భుత స్వరం నుంచి జాలువారిన గజల్స్ గానామాధుర్యంతో వారిని ఓలలాడించారు. జాతీయ స్థాయిలో ప్రేక్షకాదరణ పొందిన అణిముత్యాల్లాంటి గజల్స్ గీతాలు విన్న సభ్యుల మధ్య వాహ్వా అంటూ కళాకారులను ప్రోత్సహించారు. ప్రముఖ గాయకులు శశాంక్ శేఖర్, డాక్టర్ సురభి ఆర్య, ప్రసన్న జోషి, అంతర్జాతీయ గాయకులు నమి సౌదగార్, జ్యోతి సిస్టర్స్, సుఫీ గాయకులు సోహైల్ ఖాన్ పలువురు గజల్స్ పాటల్లో సంధించిన సందేశాత్మకమైన అర్థాలతో తెలియజేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో గజల్స్, సుఫీ సంగీత ఉత్సవాలకి సంగీత దర్శకులు రమవతార్ దయామ, శౌకత్ అలీ సుఫీ, మానీ ఖాన్, ఉస్తాద్ రతన్ లాల్ శర్మలు పాల్గొని గజల్ గాయకులను అభినందించారు. తొలుత హైదరాబాద్ ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ కార్యదర్శి సర్వత్ అలీ ఆహుతులను స్వాగతించారు.

# పసిపిల్లల వెన్నుపై పుస్తకాల బ్యాగు బరువులు

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వాస్తవానికి పిల్లల శరీర బరువులు 10 శాతం మాత్రమే పుస్తకాల బ్యాగు బరువు ఉండాలి అనే సిఫార్సు గాలికి పోయింది. పరిమితికి మించి రెండింతలకు పైగా బ్యాగులు ఉండడంతో ఆన్‌లైన్‌లో తల్లిదండ్రులు తీవ్ర ఆంధోళనకు ఆగ్రహానికి గురి అవుతున్నారని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్ అన్నారు. దేశమంతటా చిన్న పిల్లలు మోస్తున్న భారీ స్కూల్ బ్యాగుల మోత ఆంధోళనకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. పసి వెన్నులపై మోపుతున్న పుస్తకాల భారం వలన సర్వత్ర ఆగ్రహం వ్యక్తం అవుతుందన్నారు. పాఠాలు మొదలు కాకముందే తరగతి గదులు కూడా తెరవకుండా విధ్యార్థులకు హానీ చేస్తున్నాయా అనే అనుమానం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

**ఒక తండ్రి సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్‌తో హల్చల్ ..** మహారాష్ట్ర లోని ఒక తండ్రి తన కుమారుడి బ్యాగు బరువు తూచి దానిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంలో ఈ చర్చ ప్రారంభమైందని ఈ ఘటనతో పిల్లల శారీరక ఆరోగ్యంపై చాలా కాలం నుంచి ఉన్న ఆంధోళనలు మరొకసారి పెల్లుబికాయన్నారు. రాష్ట్రంలోని అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాలలో ఇప్పుడు సాధారణంగా మారిన బ్యాక్ ప్యాక్‌లు తల్లిదండ్రుల కళ్ల ముందు భారంగా కదులుతున్నాయన్నారు. అవసరం లేకపోయినా అనేక అంశాలకు సంభందించిన పాఠ్య పుస్తకాలు, నోటు బుక్కులు, నీటి బాటిళ్లు, లంచ్ బాక్స్‌తో పాటు కొన్ని సార్లు క్రీడా సామాగ్రి కూడా ప్రతి రోజు మూసుకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని చాలా పాఠశాలలు ఇప్పటికి కఠినమైన షెడ్యూల్ అనుసరిస్తూ వెళుతున్నారే కానీ టైం టేబుల్ ను ఈ షెడ్యూల్ తో సమన్వయం చేయలేకపోతున్నారని కనీసం తేలికైన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం లేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని ఈ సందర్భంగా ఏ.ఎస్ శ్రీనివాస్ వివరించారు.

**పిల్లల ఎదుగుదల పై పెను మార్పులు ..** పసిపిల్లల భుజాల పై వేలాడే పుస్తకాల భారం కేవలం అసౌకర్యం మాత్రమే క ఆదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారన్నారు. దీర్ఘకాలంలో ఈ పుస్తకాల బ్యాగు భారాన్ని మోయడం వల్ల శరీర భంగిమలో అసమతౌల్యత వెన్నుముకపై ఒత్తిడి వెన్ను నొప్పితో పాటు ప్రారంభ దశలోనే కండరాలు ఎముకలకు సంబందించిన సమస్యలు తలెత్తవచ్చని పిడియాట్రిక్ అర్థోపెడిక్ వైద్యులు హెచ్చరిస్తున్నారని ముఖ్యంగా ఎముకలు ఇంకా అభివృద్ధి చెందుతున్న పిల్లల్లో అలసట ఏకాగ్రత తగ్గిపోవడం పాఠశాలకు వెళ్లాలని ఆసక్తి తగ్గడం వంటి పరోక్ష ప్రభావాలు ఉంటాయన్నారు.

**ఎన్ సి పి సి ఆర్ రూల్స్ అమలులో లోపం ...** దేశంలో ఇప్పటికే ఈ సమస్యపై పలు మార్గదర్వకాలు అమల్లో ఉన్నాయని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ (ఎన్ సి పి సి ఆర్ ) తో పాటు పలు రాష్ట్రాల విద్యా శాఖలు స్కూల్ బ్యాగుల బరువుపై పరిమితులు విధించాలని విడతల వారిగా టైం టేబుల్ ను అమలు చేయాలని పలు మార్లు సిఫార్సు చేశాయి అయినప్పటికి ఈ మార్గదర్వకాలు అమలు చేయడంలో లోపం కనబడుతుందని శ్రీనివాస్ తెలిపారు. చాలా సందర్భాల లో ఈ బాధ్యతలు పాఠశాలలకే వదిలి వేస్తున్నారని భారత విద్యా వ్యవస్థ పై శ్రీనివాస్ వ్యాఖ్యానిస్తు వ్యవస్థ భారాన్ని తమ వెన్నుపై మోస్తున్నట్లుగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ పుస్తకాలతో మెరుగైన చదువు సాధ్యం అనే భావన మన వారిలో కలిగి ఉండడం దురదృష్టకరమన్నారు. ఈ పాఠ్య పుస్తకాల భారం నేరుగా శారీరక భారంగా మారుతుందని డిజిటల్ పుస్తకాలు లాకర్ సదుపాయాలు వారంలో వివిధ పాఠ్యాంశాలను రొటేషన్ గా మార్చడం పరిమితంగా హోంవర్క్ వంటి పరిష్కారాలు సూచిస్తున్నప్పటికి అవి అమలు కావడం కాలేదని మళ్లీ ముందు కనబడుతున్న వేళ విద్యాభారం కావాలా లేక తల్లిదండ్రుఉ భయపడుతున్నట్లుగా లేలేత భుజాలపై ఉన్న ఈ బరువు ఇక మరింత పెరగకుండా తేలిక చేయాలా అనే ప్రశ్న ఉదయిస్తుందని ఏ. ఎస్. శ్రీనివాస్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ త్యాగరాజ ఆరాధన సంగీత ఉత్సవాలు

## ఈ నెల 19 నుండి 25 వరకు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : సంస్కృతి ఫౌండేషన్ ( ఒక స్వచ్ఛంద సంస్థ ). ప్రతి సంవత్సరము సభ నిర్వహిస్తున్న హైదరాబాద్ త్యాగరాజ ఆరా ధన సంగీత ఉత్సవం ఈ సంవత్సరం ఏడు రో జులపా టు సి సి ఆర్ టి, శిల్పారామంలో జరగనున్నది. పూర్తిగా స్వచ్ఛంద కా ర్యకర్తల చేతుల మీదుగా నిర్వహించబడుతున్న హెటి ఏ ఎం ఎఫ్ అతి తక్కువ సమయంలో నే అత్యంత ప్రజా దరణ పొందింది. ఈకార్యక్రమాన్ని ప్రత్యక్షంగానే కాక దేశ విదేశా ల నుండి సో షల్ మీడియా మాధ్యమంగా ఎక్కువ సంఖ్యలో సంగీత ప్రియులు వీక్షస్తున్నారు. ఈ సంవత్సరం కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం ప్రముఖ సంగీత విధ్వాన్సుల కచేరీలు ఉంటాయి. ఇక ప్రధాన అంశమ నటువంటి పంచరత్న సేవ ఆదివారం జనవరి 25వ తేదీన ఉదయం ఏడున్నర గంటలకు ఉంచ వృత్తితో మొదలై 9 గంటలకు గురు సన్మానం పంచరత్న సేవ సీతా రామ లక్ష్మణ హనుమ త్యాగరాజ స్వామివారి మూర్తులకు అభిషేకం, ప్రసిద్ధ చిత్రకారులు కూచి గారి చిత్రలేఖనం తో అత్యంత కన్నుల పండుగగా జరగనున్నది గురు సన్మానంలో భాగంగా ఈ సంవత్సరం విధుషిమణి మండా సుధారాణి సంస్కృతి ఫౌండేషన్ సత్కరించనున్నది. హెచ్ టీ ఏ ఎం ఎఫ్ యొక్క గత సంచికలో నాధసుధా ర్ణవ అన్నవరపు రామస్వామి , పద్మశ్రీ డా క్టర్ ఎల్లా వెంకటేశ్వరరా వు , ఆకెళ్ళ మల్లికార్జున శర్మ, వి. కమలాకర్ రావు , హె దరాబా ద్ సిస్టర్స్ శ్రీయుతుల లలిత హరిప్రియ,పద్మశ్రీ అయ్యగారి శ్యామసుందరం, హెదరాబాద్ బ్రదర్స్ శ్రీయుతులు రాఘవా చారి, శేష చారి, అవసరాల కన్యాకుమారి , కళారత్న మోదుమూడి సుధాకర్ వంటి సంగీత దిగ్గజాలని సత్కారణ కార్యక్రమాలు జరుగనున్నవి.

# ఎన్ హెచ్ 65 ఫుల్ బిజీ..!



హయత్ నగర్, మేజర్ న్యూస్ః సంక్రాంతి పండుగ జరుపుకొని ప్రజ పట్టణానికి చేరుతున్నారు. ఆదివారం అమావాస్య కావడంతో శనివారమే తిరుగు ప్రయాణం అయ్యారు. దీంతో నేషనల్ హైవే 65 పై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. పట్టణ శివారు ప్రాంతాలైన పెద్ద అంబర్ పేట్ తర్వాత హయత్ నగర్ నుంచి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా, ఈ ట్రాఫిక్ జామ్ రాత్రి వరకు కొనసాగింది. కాగా, నేడు అమావాస్య కావడంతో పురు ప్రయాణాన్ని నిలిపివేసుకున్నట్లుగా త్తోంది.

# శ్రీకృష్ణ నగర్ సమస్యల పరిష్కారమే నా లక్ష్యం: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

## శ్రీ వాసవి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన వి.నవీన్ యాదవ్‌ను శ్రీ వాసవి యువజన సేవా సంఘం (బి–బ్లాక్, శ్రీకృష్ణ నగర్) ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శనివారం సాయింత్రం శ్రీకృష్ణ నగర్‌లోని బి బ్లాక్ మట్టి గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసెంబ్లీలో శ్రీకృష్ణ నగర్ గళం: ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అసెంబ్లీలో మొదటిసారి మాట్లాడే అవకాశం వచ్చినప్పుడే శ్రీకృష్ణ నగర్ సమస్యలను ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. ఈ విషయాన్ని వాసవి సంఘం ప్రతినిధులు సభలో ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా ఈ ప్రాంతాన్ని వేధిస్తున్న డ్రైనేజీ సమస్యతో పాటు ఇతర మౌలిక వసతుల కొరతను తాను స్వయంగా చూశానని, వాటిని సత్వరం పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏ చిన్న సమస్య ఉన్నా నేరుగా



తన దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. 15 ఏళ్ల సేవా ప్రస్థానం అభినందనీయం: శ్రీ వాసవి యువజన సేవా సంఘం గత 15 ఏళ్లుగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలను ఎమ్మెల్యే కొనియాడారు. గణేష్ నవరాత్రులు, ఉగాది పచ్చడి పంపిణీ, ఆగస్టు 15 వేడుకలు వంటి కార్యక్రమాల్లో తాను గతంలో కూడా పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. "సంఘంలో ఉన్నవారంతా సినీ కార్మికులు, సామాన్య ఉద్యోగులు అయినప్పటికీ.. తాము సంపాదించిన కొద్దిపాటి సంపాదనలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించడం గొప్ప విషయం" అని ఆయన ప్రశంసించారు. పాల్గొన్న ముఖ్యులు: ఈ కార్యక్రమంలో వాసవి సంఘం ప్రతినిధులు పుట్టా రామకృష్ణ, శ్రీనాథ్ శ్రీనివాసరావు, అనపగడ్డి సూర్యారావు, పుట్టా బుజ్జి, పుట్టా ప్రసాద్ బాబు, నాచు సునీల్, కొట్టెడ సాయిరాం, రాజేష్, చిన్ని, నాగరాజు, నానాజీ. రమేష్, పీ సాయి, కే.సాయి, కన్నబాబు, భీమరాజు, పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయినాథ్ యాదవ్, గౌంటీ సాయి, సంపత్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేను అభినందించారు.

# అనాధ పిల్లలకు అల్పాహారం




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో శనివారం అనాధ పిల్లలకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా తమ కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్య అన్నదానాలు, అల్పాహారం పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. మానవత్వంలో దయ పొందగల అన్న ప్రసాదం కంటె గొప్ప సేవ ప్రపంచంలో మరొకటి లేదన్నారు. కార్యక్రమంలో కోశాధికారి కుష్ అగర్వాల్, సభ్యులు సిద్దార్ద్ పాల్చం, సునీల్ దారాడే, సంజయ్ ధనావత్ పాల్గొన్నారు.



# సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా కోసం నోముల ప్రకాష్ పోరాటం

## ర్యాలీ అడ్డుకున్న పోలీసులు స్టేషన్‌కు తరలింపు



సీతాఫల్‌మండి, మేజర్‌న్యూస్: సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీతాఫల్‌మండి చౌరస్తాలో బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నోముల ప్రకాష్ ఆధ్వర్యంలో అనుచరులతో కలిసి చేపట్టిన శాంతియుత ర్యాలీ ఉద్రిక్తతకు దారితీసింది.నోముల ప్రకాష్ నేతృత్వంలో సాగుతున్న ర్యాలీనిచిలకలగూడ పోలీసులు అడ్డుకుని,బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా నోముల ప్రకాష్ మాట్లాడుతు"సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటయ్యే వరకు మా పోరాటం ఆగదు అని తెలిపారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రజల అడుగుజాడల్లో నడుస్తాం అన్నారు.కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం ఇదీ అలాగే సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా సాధిస్తాం." అని నోముల ప్రకాష్ స్పష్టం చేశారు.అతను మరోసారి ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తూ"200 ఏళ్ల చరిత్ర సికింద్రాబాద్ ఉన్న నగరాన్ని ఎవరూ పేరు మార్చలేరు అన్నారు. సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా కావాలనేది సికింద్రాబాద్ ప్రజల కోరిక అని అన్నారు.సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా ఏర్పాటై తీరాలి తెలిపారు.దీనికోసం పోరాటం మరింత ఉధృతం చేస్తాం అని ఘాటుగా వ్యాఖ్యానించారు.సికింద్రాబాద్ ప్రజల ఆశయాల కోసంతమ త్యాగాలు, పోరాటాలు కొనసాగుతాయని నోముల ప్రకాష్ స్పష్టం చేశారు. ఈ శాంతియుత నిరసన ర్యాలీలో పాల్గొన్న రవి మహదేవన్, సురేష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, వెంకట్ సాయి కుమార్, బాలు , జీవన్, ప్రశాంత్, జ్ఞానేశ్వర్, శ్రవణ్ కుమార్, శ్రీనివాస్, గణేష్ తదితరులను పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు.

## మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ పోలీసులు విస్తృత చర్యలు : డీసీపీ సృజన కరణం




మాదాపూర్,మేజర్ న్యూస్ : మహిళలు, చిన్నారుల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 10.01.2026 నుండి 16.01.2026 వరకు విస్తృత చర్యలు చేపట్టినట్లు విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కరణం తెలిపారు.ఆపరేషన్ స్మైల్--శ××లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 50 జువెనైల్ జస్టిస్ (జీజీ) చట్టం కేసులు నమోదు చేసి, 220 మంది బాలురతో పాటు 06 మంది బాలికలు కలిపి మొత్తం 226 మంది పిల్లలను విజయవంతంగా రక్షించినట్లు తెలిపారు.అదేవిధంగా, సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 139 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 29 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిలో 28 మందిపై పెట్టి కేసులు నమోదు చేయగా, మిగిలిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే మహిళల నుండి అందిన 19 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించి తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు.భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించడంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు / సీడీఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. ఈ కేంద్రాల ద్వారా 13 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపినట్లు తెలిపారు.సైబరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు కలిసి మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలపై వేధింపులు, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, నిరంతర వెంబడింపులు (స్టాకింగ్), భిక్షాటన, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా




మొత్తం 2802 మంది ప్రజలకు అవగాహన కల్పించినట్లు వెల్లడించారు.అలాగే మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, అత్యవసర సేవల కోసం డయల్ 100, సైబర్ సహాయం కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యత ప్రజలకు వివరించినట్లు డీసీపీ తెలిపారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

**• ఏసీపీ రాఘవేందర్ రావు • కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచన**




ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్..సైబర్ మోసాల బారిన పడకుండా ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఆర్‌నగర్ డివిజన్ ఏసీపీ రాఘవేందర్ రావు ప్రజలకు సూచించారు. బోరబండ డివిజన్ ఎన్ఆర్ఆర్‌పురంలో గల ప్రొఫేసర్ జయశంకర్ కమ్యూనిటీ హాల్‌లో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ వివిధ రూపాల్లో, మార్గాలలో తమను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న సైబర్ నేరగాళ్ళకు తగిన బుద్ది రావాలంటే చిన్న పిల్లల నుండి వృద్దులవరకు చైతన్యం రావాలన్న తలంపుతో డీజీపి శవధర్ రెడ్డి, కమీషనర్ సజ్జనార్ ఆద్వర్యంలో 'జాగృత్ హైదరాబాద్ సురక్షిత్ హైదరాబార్' కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఫోన్ ద్వార తమ అకౌంట్ వివరాలు, ఓటీపీ అడుగుతున్న వారికి ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా పార్ట్‌టైం జాబ్ పేరుతో వస్తున్న ఫోన్ కాల్‌ను నమ్మకుండా పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. తమకు గుర్తుగా ఉండాలని కుటుంబ సభ్యులు, దంపతుల పలు వీడియోలు తీసి సోషల్ మిడియాలో పోస్ట్ చేస్తున్న వారు సైబర్ మోసాల బారిన పడుతున్న కేసులు ఈ మధ్య కాలంలో ఎక్కువగా నమోదు అవుతున్న విషయాన్ని గుర్తు చేశారు. వివరాలు సేకరించి మోసానికి పాలుపడే అవకాశం ఉన్నదని గ్రహించి అప్రమత్తంగా ఉండాలి. పోలీస్ శాఖ చెప్పున్న జాగ్రత్తలపై తమ కుటుంబ సభ్యులకు సైతం అవగాహన కల్పించాలి , సైబర్ మోసానికి గురైన వారు వెంటనే 1930 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోరబండ ఇన్‌స్పెక్టర్ సురేందర్, డీఐ సైదులు, ఎస్సై నాగుల్ మీర, సైబర్ క్రైం వారియర్ సునిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యాభినయ రూపక ప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : ప్రముఖ నాట్య గురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత మద్దాలి ఉషా గాయత్రి శిష్యురాలు కుమారి వెంట్రప్రగడ నూత్న అనన్య గీతా సారంలోని శ్లోక పారాయణ ఒక అరుదైన కూచిపూడి నృత్యాభినయ రూపక ప్రదర్శనను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా అనన్య భవద్గీతలోని 54 ఎంపిక చేసిన శ్లోకాలను ప్రత్యక్షంగా పఠిస్తూ..వాటి సారాంశాన్ని నృత్యం, అభినయంతో ప్రదర్శించి ప్రేక్షకులకు ఆకట్టుకుంది. నృత్య గురువు డాక్టర్ మద్దాలి ఉషా గాయత్రి నృత్య దర్శకత్వంలో శ్రీవల్లి శర్మ సంగీతంతో రూపొందించిన రాగాలతో కూడిన ఈ ప్రదర్శన గీతలోని విలువలను. వసుదేవ కుటుంబ స్ఫూర్తిని చాటి చెప్పింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రిటైర్డ్ డిజిపి డా. కె. అరవింద రావు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ డా. అనంత లక్ష్మి , గీతాచార్య ఓగేటి కృష్ణ తదితరులు పాల్గొని అనన్యను అభినందించారు. గానం, : వెంపటి శ్రీవల్లి శర్మ వయోలిన్: అనిల్ కొలంక నట్టువాంగం: సుసర్ల శర్మ మృదంగం: శ్రీధరాచార్య ఫ్లూట్ : వేంకటేష్ వాయిద్య సహకారాన్ని అందించారు.

## హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ ఫ్రాడ్‌పై ప్రత్యేక ఆవేర్‌నెస్ కార్యక్రమం




అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్: హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆదేశాలమేరకు హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తంరావు ఆధ్వర్యంలో శనివారం నాంపల్లి ఆగాపురాలోని తాబండ ఎక్స్ రోడ్‌లో సైబర్ ఆవేర్‌నెస్ కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. శివతోపాటు ఇద్దరు కానిస్టేబుల్‌ల సమన్వయంతో స్థానిక ప్రజలకు సైబర్ ఫ్రాడ్‌మీద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు తగిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ టి. పురుషోత్తంరావు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులనుంచి మీకు ఫోన్‌చేసి, ఓ.టి.పి..,,పిన్,వ్యక్తిగత వివరాలగురించి అడిగితే,వారికి వెంటనే పూర్తి వివరాలను ఏట్టి పరిస్థితుల్లోను ఇవ్వవద్దని వారికి సూచించారు. ఒకవేళ ఏవరైనా సైబర్ ఫ్రాడ్‌కు గురిఅయితే,వెంటనే1930 నెంబర్‌కు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్.ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపుపై విజయోత్సవం

- రాబోయే ఏ ఎన్నికల్లోనైనా బిజెపిదే విజయం
- మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం హర్షణీయం
- విపక్ష పార్టీలకు బుద్ధి చెప్పిన మహారాష్ట్ర అర్బన్ ఓటర్లు
- ప్రతికూల రాజకీయాలను తిరస్కరించిన ప్రజల తీర్పు
- ఇప్పటికైనా మహారాష్ట్రలోని రాజకీయ పార్టీలు గమనించాలి
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్: మహారాష్ట్రలోని పలు కార్పొరేషన్ ఎన్నికల్లో మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మిత్ర పక్షాలు గెలుపొందడంపై శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు బిజెపి నేతలు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సాధించిన ఘన విజయం ప్రజాస్వామ్యంలో ప్రజల విశ్వాసానికి నిదర్శనం అని ఆయన అన్నారు. మహారాష్ట్రలో విపక్ష పార్టీలన్నీ ఏకమైనప్పటికీ భారతీయ జనతా పార్టీ తోపాటు మద్దతు తెలిపిన శివసేన సిండే వర్గం అత్యధిక సీట్లు సాధించి ముందు వరుసలో ఉందన్నారు. ఇప్పటికైనా మహారాష్ట్రలోని విపక్ష పార్టీలు అర్థం చేసుకోవాలన్నారు. త్వరలో జరగబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తో పాటు ఇతర రాష్ట్రంలో ఒకవేల ఉప ఎన్నికలు జరిగితే భారతీయ జనతా పార్టీ విజయం సాధించి ముందు వరుసలో ఉంటుందన్నారు. మహారాష్ట్రలో ప్రధానంగా ముంబై, పూణే, నాగపూర్ లాంటి అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో బిజెపి శ్రేణులు విజయం సాధించడం అభినందనీయమన్నారు. పట్టణ స్థానిక సంస్థలలో బీజేపీకి లభించిన ఈ స్పష్టమైన మెజారిటీ పారదర్శక పాలన, అభివృద్ధి ప్రధాన దృక్పథం, ప్రజా కేంద్రిత విధానాలకు ప్రజలు ఇచ్చిన మద్దతును స్పష్టంగా చూపిస్తుందని తెలిపారు. మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల విజయంపై ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఏ రాష్ట్రంలోనైనా ఏ ఎన్నికల్లోనైనా భారతీయ జనతా పార్టీ విజయం సాధించి ముందు వరుసలో ఉంటుందన్నారు. విపక్ష కూటమి నిరంతరం చేసిన తప్పుడు ప్రచారం, ఆధారంలేని ఆరోపణలు ప్రతికూల వ్యాఖ్యల మధ్య కూడా మహారాష్ట్ర ప్రజలు అభివృద్ధిని, స్థిరమైన పాలనను ఎంచుకున్నారు. ప్రజల ఆకాంక్షలకు దూరంగా ఉండే ప్రతికూల రాజకీయాలను వారు స్పష్టంగా తిరస్కరించారన్నారు. విపక్ష కూటమి పట్టణాభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సంక్షేమంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ఇవ్వడంలో విఫలమై, వ్యక్తిగత దాడులు భయపెట్టే ప్రచారానికి పరిమితమైందన్నారు. ఈ విధమైన రాజకీయ ధోరణికి ప్రజల నుంచి తగిన సమాధానం లభించిందన్నారు. బీజేపీ సాధించిన ఈ విజయం ప్రజలు పనితీరు, బాధ్యతాయుత పాలన, నిజాయితీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారనే విషయాన్ని మరొకసారి రుజువు చేసిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోఆప్షన్ సభ్యులు కేశవరావు, రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి, బిజెపి నాయకులు మణిభూషణ్, అరుణ్, నరసింహ చారి, రఘు, చాంద్, రమేష్, కమలాకర్ రెడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి అల్లుడికి "ఆగర్తి "వారి అదిరిపోయే విందు





హైదరాబాద్, మేజర్ న్యూస్: అతిథి మర్యాదలకు గోదారోళ్ళు అంటేనే పెట్టింది పేరు.సంక్రాంతి వస్తుంది అంటేనే ప్రతి ఇంట్లో అదొక ఆనందకర,ఆహ్లాదకరమైన వాతావరణం వచ్చేస్తుంది .అందులోను కొత్త అల్లుడు ఇంటికొస్తున్నాడంటే మామగారికన్నా అత్తగారికే ఎక్కువ హడావిడి ఉంటుంది.ఎందుకంటే కొత్త అల్లుడికి ఏ ఏ రకాల పిండి వంటలు చేయాలి , ఏమేమి మర్యాదలు చేయాలి అనే హడావుడితో ఇల్లంతా కలియతిరిగే వారెవరైనా ఉన్నారంటే అది ఒక్క అత్తగారే .ఇందులో భాగంగానే సంక్రాంతికి ఇంటికొచ్చిన కొత్త అల్లుడికి గుంటూరు గ్రామానికి చెందిన ఆగర్తి ప్రసాద్ , సునీత దంపతుల ముద్దుల కుమార్తె శ్రావణి కి భీమవరంకు చెందిన ఆముదాలపల్లి వంశీకి ఇచ్చి అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు.ఈ సంక్రాంతి పండుగకి ఇంటికొచ్చిన కొత్త అల్లుడికి అతిథి మర్యాదలతో స్వాగతం పలికి పసందైన విందు ఏర్పాటు చేసారు.ఇందులో భాగంగానే పలు రకాల పిండి వంటలతో కొత్త అల్లుడికి విందు ఏర్పాటు చేసారు.విందు ఏర్పాట్లు చుసిన కొత్త అల్లుడు ఏంటి మామ ఇదంతా ,ఇంత హంగామా అంటూ సరదా సరదాగా మాట్లాడుకోవడంతో ఇల్లంతా ఆనందోత్సహాలతో నిండిపోయింది.ఎందుకంటే కొత్త అల్లుడికి మామగారు మేనమామ కావడంతో సరదా సరదాగా సాగిపోయింది.కొత్త అల్లుడిని సత్కరించి పసందైన విందు ఏర్పాటు చేయడంతో కొత్త అల్లుడు, పండగ వాతావరణంతో ఇల్లంతా కోలాహలంగా మారిపోయింది.

# రీల్స్‌లో హడావిడి–రియాలిటీలో గారడి.... లక్కీ డ్రా ఇన్‌ఫ్లూయెన్సర్లకు గట్టి వార్నింగ్ ఇచ్చిన నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సోషల్ మీడియా క్రేజ్‌ను పెట్టుబడిగా మార్చుకుని,"లక్కీ డ్రాల" పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ఇన్‌ఫ్లూయెన్సర్లపై హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. కేవలం పాపులారిటీని అడ్డంపెట్టుకుని,ప్రజలనుంచి డబ్బు దండుకుంటునన వారిపై ఇకపై ఏమాత్రం ఉపేక్షించేదిలేదని,వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ శనివారం జారీ చేసిన ఓ పత్రిక ప్రకటనలో హెచ్చరించారు. శనివారం ఆయన "ఎక్స్" (ట్విటర్) వేదికగా ఆయన స్పందించి, ఈ హెచ్చరికను ప్రత్యేకంగా జారీచేశారు. గతంలో బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేసిన కొందరు, ఆ అక్రమ దందాకు అడ్డుకట్ట పడడంతో, ఇప్పుడు "లక్కీ డ్రాల" అవతారం ఎత్తారని,కార్లు, ఖరీదైన బైకులు,ఇళ్లు, డి.జె.సెట్లువంటివాటిని బహుమతులుగా ఇస్తామంటూ ప్రజలను ఎరవేసి,నిలువునా మోసం చేస్తున్నారని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. రీల్స్‌లో ఆర్భాటపు ప్రచారాలుచేస్తూ,వాస్తవంలో మోసాలకు పాల్పడుతున్న పలువురు ఇన్‌ఫ్లుయెన్సర్ల వీడియోలను నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా "ఎక్స్"లో షేర్ చేశారు. ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై "ద ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ బ్యానింగ్ యాక్ట్–1978"కింద కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టంచేశారు. ఈ వ్యవహారంలో వారు సినీమా సెలబ్రిటీలైనా, సోషల్ మీడియా స్టార్లు అయినా సరే,ఎవరిని వదిలిపెట్టబోమని, చట్టపరమైన చర్యలనుంచి ఎవరుకూడా తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. లక్కీ డ్రాల పేరుతో ఎవరైనా మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే తమకు తగిన సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. అందుకుగాను డయల్ 100కు గానీ,హైదరాబాద్ సిటీ పోలీస్ వాట్సాప్ నెం.9490616555 అనే నెంబర్‌నకు వివరాలను అందజేయాలని ఆయన సూచించారు. స్థానిక పోలీసులకుకూడా ఫిర్యాదు చేయవచ్చని, ప్రజలు అప్రమత్తంమగా ఉండాలని, ప్రలోభాలకు గురిచేసే, మాయ మాటలు నమ్మి మోసపోవద్దని,నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కొత్త అల్లుడికి "ఆగర్తి "వారి పసందైన విందు



హైదరాబాద్, మేజర్ న్యూస్ః అతిథి మర్యాదలకు గోదారోళ్ళు కి పెట్టింది పేరు.అందులో భాగంగానే సంక్రాంతికి ఇంటికొచ్చిన కొత్త అల్లుడికి పెరవలి గ్రామానికి చెందిన ఆగర్తి వెంకట కృష్ణారావు , స్వరూపరాణి దంపతుల ముద్దుల కుమార్తె భాగ్యశ్రీ లక్ష్మి కి హైదరాబాద్ కు చెందిన బొద్దు భార్గవ్ సాయికి ఇచ్చి ఐదు నెలల క్రితం అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు.ఈ సంక్రాంతి పండుగ మొదటి పండుగ అయినందున పండుగకి ఇంటికొచ్చిన కొత్త అల్లుడికి అతిథి మర్యాదలతో అల్లుడితో సహా అల్లుడి తల్లిదండ్రులకు స్వాగతం పలికి పసందైన విందు ఏర్పాటు చేసారు.ఇందులో భాగంగానే 225 రకాల పిండి వంటలతో కొత్త అల్లుడికి విందు ఏర్పాటు చేసారు.విందు ఏర్పాట్లు చుసిన కొత్త అల్లుడు ఒకింత ఆశ్చర్యానికి గురైన సందర్భం కూడా లేకపోలేదు.ఇంత వరకు వినడమే గాని ప్రత్యక్షంగా చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని అంటున్నాడు కొత్తల్లుడు.కొత్త అల్లుడి తల్లిదండ్రులని సత్కరించి పసందైన విందు ఏర్పాటు చేయడంతో కొత్త అల్లుడు, పండగ వాతావరణంతో ఇల్లంతా కోలాహలంగా మారిపోయింది.ఊరంతా, జిల్లా మొత్తం ఏ నోట విన్నా ఆగర్తి వారి విందు కబుర్లే వినిపిస్తున్నాయి.

## నేడు శారదానగర్ పార్క్‌లో గాడేపల్లి రామమూర్తి సంస్మరణ సభ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకళాభారతి సాంస్కృతిక సేవా సంస్థ –వనస్థలిపురం భక్త సమాజం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు వనస్థలిపురం శారదానగర్ పార్క్‌లో స్వర్గీయ గాడేపల్లి రామమూర్తి సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణ సంఘంలో సభ్యులు, రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య మాజీ కార్యదర్శి, అన్నమాచార్య కీర్తనల ప్రచారకులు, భజన కార్యక్రమ నిర్వహనలో మేటి, గాయకుడు, నటుడు, దర్శకుడు, వ్యాఖ్యాత రామ్మూర్తి సంస్మరణ కార్యక్రమానికి వారి అభిమానులు, బంధువులు, మిత్రులు విచ్చేసి వారిని స్మరించుకునే కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 17) ః విద్యార్థులు విజయం సాధించాలంటే లక్ష్యాన్ని ఎంచుకోవాలని అడిషనల్ రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జీ బృంగి శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని శనివారం కేజీఆర్ గార్డెన్‌లో శ్రీచైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి అడిషనల్ రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జీ బృంగి శ్రీనివాసులు, చేవెళ్ల డిటెక్టివ్ సీఐ ఉపేందర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా అడిషనల్ రంగారెడ్డి జిల్లా సెషన్ జడ్జీ బృంగి శ్రీనివాసులు మాట్లాడుతూ.... విద్యతోని ఏదైనా సాధించగలుగుతామని, నేటి తరంలో చదువు లేనిది ఏమి చేయలేము చదువుని ప్రేమతో చదవాలన్నారు. ప్రతి విద్యార్థి సమాజంలో ప్రతి దానిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు నిర్లక్ష్యం, చెడు వ్యాసనాలు, బద్ధకం మొదలైనవి విద్యార్థి జీవితాన్ని దెబ్బతీస్తాయన్నారు. చేవెళ్ల డిటెక్టివ్ సీఐ ఉపేందర్ మాట్లాడుతూ....విద్యార్థులందరూ అన్ని రంగాల్లో ముండాలన్నారు. తరగతి గదిలో పక్క విద్యార్థితో పోల్చుకుని చదివితే మంచి మార్గాన్ని పెంచుకోగలుగుతారన్నారు. చైతన్య విద్యార్థులు చైతన్యం కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమానికి ఎస్సైలు డి.శిరీష, బి.శిరీష, ప్రిన్సిపల్ శేఖర్, కరస్పాండెంట్ శ్రీకాంత్, డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, శ్రీరామరఘుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో ట్యాక్స్ దందా

## • జీహెచ్ఎంసీ ఆదాయానికి కోట్లలో గండి • ఇంటి దొంగలుగా మారిన అధికారులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలో జీహెచ్ఎంసీ ఆదాయానికి కీలకమైన మున్సిపల్ ట్యాక్స్ విభాగం కొందరి చేతుల్లో అవినీతి అడ్డాగా మారిందా? అన్న అనుమానాలకు ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో జరుగుతున్న పరిణామాలు బలమిస్తున్నాయి. ఆస్తి పన్ను వసూళ్ల పేరుతో అక్కడ పనిచేస్తున్న కొందరు ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని అడ్డదారుల్లో మళ్లిస్తూ జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న అక్రమ వసూళ్ల దందా, స్థానిక ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులను కూడా కలవరపెడుతోంది. ఈ వ్యవహారం ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ, దానికి అడ్డుకట్ట వేయడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా జీహెచ్ఎంసీకి పన్నుల రూపంలో రావాల్సిన నిధులు అధికారుల జేబుల్లోకి జారిపోతున్నాయన్న ఆరోపణలు తెరపైకి వస్తున్నాయి. ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని హైదర్‌నగర్, అడ్డగుట్ట, సమతా నగర్, శంషుగూడ, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్, కూకట్‌పల్లి, హెచ్ఎంటీ హిల్స్ తదితర ప్రాంతాల్లో ఆస్తి పన్ను తగ్గిస్తామని చెప్పి ఒక్కో భవన యజమాని నుంచి వేల నుంచి లక్షల రూపాయల వరకు లంచాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పన్ను లెక్కలు సవరించడం, నోటీసులు నిలిపివేయడం, బకాయిలను తగ్గించడం వంటి అంశాల్లో బేరసారాలు జరుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఒక ఉన్నతాధికారి అండతో కొంతమంది సిబ్బంది అసలు విధులను పక్కనపెట్టి లంచాల దందానే ప్రధాన వృత్తిగా మార్చుకున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో కొందరిపై మెమోలు జారీ అయినప్పటికీ, వారిలో మార్పు రాకపోవడం ఈ వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేస్తోంది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న ఈ వ్యవహారంలో ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ఆస్తి యజమానులు కుమ్మక్కై జీహెచ్ఎంసీ ఆదాయాన్ని దోచుకుంటున్నారన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. వేలల్లో కాదు, లక్షల్లో కాదు ఏటా కోట్ల రూపాయల నష్టం జీహెచ్ఎంసీకి జరుగుతోందని, ఈ దందాతో కొందరు సిబ్బంది కోట్లకు పడగలెత్తినట్లు సమాచారం. ప్రభుత్వ సంస్థలో పనిచేస్తూనే సంస్థ ఆదాయానికి గండికొడుతున్న ఇలాంటి 'ఇంటి దొంగల'పై విజిలెన్స్, ఏసీబీ శాఖల ద్వారా సమగ్ర విచారణ జరిపితేనే అసలు నిజాలు బయటపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోతే, ప్రజల్లో విశ్వాసం పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందన్న హెచ్చరికలుః

# వందే మాతరం దీక్షతో దేశభక్తి పెంపొందించాలి

## ప్రముఖ సామాజిక కార్యకర్త, పర్వతారోహకురాలు రేఖారావు



హైదరాబాద్, మేజర్ న్యూస్: వందేమాతరం దీక్ష భారతదేశంలోని ప్రతీ ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే విధంగా స్ఫూర్తి నింపుతోందని ప్రముఖ సామాజిక కార్యకర్త, పర్వతారోహకురాలు రేఖారావు స్పష్టం చేశారు. ఈక్రమంలో నగరంలోని నల్లకుంట్ల వందే ప్రజ,నిత్యజనగణమన ప్రాంగణంలో గురువారం నిర్వహించిన వందేమాతర దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేఖారావు మాట్లాడుతూ నిత్యజనగణ పేరిట 1349 రోజుల పాటు ప్రతీరోజూ జెండా అవిష్కరణ గావించడం, ఇదే వేదికలో వందేమాతరం దీక్ష చేపట్టడం దేశ వ్యాప్తంగా తొలిసారి అని అన్నారు. వందేమాతరం దీక్ష ధరించిన దేశభక్తులను, నిత్యజనగణమన వేదిక నిర్వహకులను పేరుపేరునా ప్రశంసించారు.భావిభారత పౌరులలో దేశభక్తిని పెంపొందిం చేందుకు సరికొత్తగా 11 రోజుల పాటు దీక్ష ఆచరిస్తూ ముందుకు సాగడం అద్భుతమన్నారు. దేశభక్తికి సంబందించిన కార్యక్రమాలంటే తనకు ఎంతో ఇష్టమని, ఈ తరహా కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. దేశం కోసం, దేశ భక్తి కోసం నిత్యజనగణమన ఫౌండర్ నేలంటి మధు, వందేమాతరం దీక్ష వ్యవస్థాపకులు చెన్నూరు నాగ శ్రీధర్‌శర్మ, నిర్వహకులు మరిన్ని కార్యాక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. తొలుత నల్లకుంట్లలో ప్రారంభమైన నిత్యజనగణమన, వందేమాతరం దీక్ష భవిష్యత్తులో అనేక ప్రాంతాలలో విస్తరించాలన్నారు. అనంతరం నిత్యజనగణమన వేదిక వ్యవస్థాపకులు నేలంటి మధు, వందేమాతరం దీక్ష ఫౌండర్ చెన్నూరు నాగ శ్రీధర్‌శర్మలు మాట్లాడుతూ.. ప్రతీ పౌరుడిలో దేశ భక్తి పెంచేలా 1349 రోజుల పాటు జెండావిష్కరణ గావిస్తున్నామని, పౌరుల కోరిక మేరకు ఎన్ని ఆటంకాలు వచ్చినా నిరంతరాయంగా జెండా విష్కరణ, దీక్షలు కొనసాగిస్తామని చెప్పారు. ఈక్రమంలో వందేమాతరం దీక్ష ధరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వందేమాతరం దీక్ష ప్రారంభమైన రోజే ఆర్మీ డే కావడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో నిత్య జనగణమన నిర్వాహకులు ఎం కే శ్రీని వాస్, ఉపేందర్ ప్రసాద్ దూబే, డీ ఎన్ రావు, దుబాసి ప్రతిభ, జర్నలిస్ట్ జమ్మికుంట శ్రీనివాస్, హైకో ర్టు న్యాయవాది, సామాజిక కార్యకర్త భాగ్యరేఖ, వెంకటరాము, దేవేందర్‌రెడ్డి, నవీన్,అనీల్‌కుమార్‌లు దీక్ష ధరించి వందేమాతరం అంటూ ర్యాలీ నిర్వహించారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి





వికారాబాద్, మేజర్‌న్యూస్: కొడక్‌చర్ల మండలం సాల్వీడ్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా డిఎస్పీ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈకార్యక్రమం గురించి డీఎస్పీ మాట్లాడాడుతూ యువత అన్ని రంగాలలో రాణించాలన్నారు. క్రీడ్‌లూ శరీరక,మానసిక దృఢత్వానికి ఎంతో అవసరమని అన్నారు. యువత గ్రామ అభివృద్ధిలో బాగస్వాములు కావాలన్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతున్నానని అన్నారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు 10 సీసీ కెమెరాలను దోనెట్ చేసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మొదటిది బహుమతి 10,000 పదివేలు, రెండవ బహుమతి 5500 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల సబ్ ఇన్స్‌పెక్టర్ రమేష్, నిరతి యాదయ్య, రంగి శివ, గణేష్, దానం నరేష్, ఇడుక్కి కొండయ్య, అడ్వకేట్‌లో టీచర్‌లో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మునిసిపాలిటీ రిజర్వేషన్లు ఖరారు

ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 17) ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శనివారం ఆమనగల్లు మునిసిపల్ చైర్మన్, కౌన్సిలర్ స్థానాలకు రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేశారు. మున్సిపల్ చైర్మన్ జర్నల్ కు కేటాయించగా, 15 వార్డులకు గాను (జర్నల్ కు 8) (ఎస్సీ 2) (బిసి1) (ఎస్టిలకు 4) స్థానాలను కేటాయించారు. ఆమనగల్లు మున్సిపాలిటీలో వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు ఇలా.. 1వార్డు (జనరల్- మహిళ). 2 వార్డ్ (ఎస్సీ-మహిళా). 3 వార్డ్ (జర్నల్- మహిళ). 4 వార్డు (జనరల్). 5 వార్డ్ (జర్నల్). 6 వార్డు (ఎస్టీ- జర్నల్). 7 వార్డు (ఎస్టి-జర్నల్). 8 వార్డ్ (ఎస్సీ- జర్నల్). 9 వార్డ్ (జర్నల్) . 10 వార్డ్ ( జర్నల్ -మహిళ). 11 వార్డు )ఎస్టి- మహిళ). 12 వార్డ్ (బీసీ -జర్నల్). 13 వార్డ్ ( ఎస్టి- మహిళ). 14 వార్డ్ (జర్నల్) . 15 వార్డు (జనరల్- మహిళ) గా ఖరారైనట్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 17) ః డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని కౌకుంట్ల గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్లోళ్ల క్రిష్ణ అన్నారు. చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో డా.బీ.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని నియమించారు. సంఘం అధ్యక్షులుగా నల్లోళ్ల క్రిష్ణ, ఉపాధ్యక్షులుగా నారేగూడెం ఆంజనేయులు, కార్యదర్శిగా టప్ప ఆంజనేయులు, ఉపకార్యదర్శిగా నారేగూడెం కాషయ్య, కోశాధికారిగా తలారి మహేందర్, కల్చరర్ ప్రోగ్రాం టప్ప మహేందర్, ఎర్రోళ్ల యాదయ్య, స్పోర్ట్స్ గొప్పనోళ్ల గోవర్ధన్(చింటూ), కో-ఆర్డినేటర్‌గా రాజులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు క్రిష్ణ మాట్లాడుతూ....అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రతి ఒక్కరు చదివి తెలుసుకోవాలని, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవలన్నారు.

## మార్కండేయ నగర్ కాలనీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



గండిపేట్, మేజర్ న్యూస్: (జనవరి 17)మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ కాలనీలో సంక్రాంతి సంబరాలు అంబరాని అంటాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నారులు పెద్దలు అందరు కలిసి గాలిపటాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సంప్రదాయ పద్ధతిలో పండుగను ఆనందంగా జరుపుకున్నామన్నారు. సంక్రాంతి పండుగ గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు కాలనీవాసుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వీడెం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్ పాల్గొని పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కోట పవన్, మామిడి శెట్టి శ్రీనివాస్, ఉడుత సురేష్, గుత్తి మలేష్,చింటూ రెడ్డి, గంజి ధనంజయ్, బాత్కు విజయ్, మొగిలి రాజు,లలిప్, భారత్, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రాజు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 17): సంక్రాంతి పండు గను పురస్కరించుకొని సామాజిక సంఘకర్త గణాటే రాజు చార్మినార్ ఎసిపి చంద్రశేఖర్ ను కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎసిపి చంద్రశేఖర్ తో ఆవిష్కరించారు.